RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:79 TUESDAY,AUGUST 18,2026 PAGES:12 COST: 2/-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :79 మంగళవారం, ఆగష్టు 18, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# పేదల ఆరోగ్యం.. మా బాధ్యత



## పేదల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత
## టిమ్స్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం
### 2027 డిసెంబర్ నాటికి ఆస్పత్రుల నిర్మాణం పూర్తి

తెలంగాణ పత్రిక :తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన మిగతా2లో



## యూపీ ఎన్నికలకు BJP మాస్టర్ ప్లాన్..
### జాతీయ కార్యవర్గంలో అగ్రపీఠం ఆ రాష్ట్రానికే..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: బీజేపీ ప్రకటించిన కొత్త జాతీయ కార్యవర్గంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు భారీ ప్రాధాన్యం దక్కింది. కీలక పదవుల్లో యూపీకి చెందిన ఎనిమిది మందికి చోటు కల్పించగా, తెలంగాణ నుంచి ఒక్కరికీ అవకాశం లభించలేదు. 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీజేపీ జాతీయ కార్యవర్గంలో యూపీకి అత్యధిక ప్రాధాన్యత కల్పించినట్లు రాజకీయ విశ్లేషణలు సూచిస్తున్నాయిభారతీయ జనతా పార్టీ (BJP) ప్రకటించిన కొత్త జాతీయ కార్యవర్గాన్ని పరిశీలిస్తే ఆ పార్టీ ఉత్తర్‌ప్రదేశ్ మిగతా2లో

## కాంగ్రెస్ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం
### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: పార్టీలో క్రమశిక్షణ, అంకితభావమే ప్రధానమని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క నాయకుడి, కార్యకర్త పనితీరును అధిష్టానం నిశితంగా గమనిస్తోందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన 'బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం' 2లో

## ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదు

- 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దని సూచన
- 22ఏలో ఉందని దరఖాస్తు తిరస్కరించొద్దని ఆదేశం
- భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలన
- రికార్డులు పూర్తిగా తనిఖీ చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశం



తెలంగాణ పత్రిక : 22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే మిగతా2లో



## తెలంగాణలో SIR ముసాయిదా ఓటర్ల లిస్ట్ విడుదల..

- తెలంగాణలో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల
- దాదాపు 73 లక్షల ఓటర్ల పేర్ల తొలగింపుకు ప్రతిపాదన
- చనిపోయిన, చిరునామా మారిన వారిగా గుర్తింపు
- ఈసీ వెబ్ సైట్ ద్వారా జాబితాలో పేరు తెలుసుకోవాలి

తెలంగాణ పత్రిక ప్రతినిది: మీ ఓటు భద్రంగా ఉందో లేదో సరిచూసుకునే సమయం వచ్చింది. తెలంగాణలో ఎన్నికల సంఘం చేపట్టిన SIR ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైంది. ఎన్యూమరేషన్ ప్రక్రియమిగతా2లో

## 'దిమాగీ నక్సల్స్'పై రిజిజు వివరణ



- 'దిమాగీ నక్సల్స్'.. ఎవరో చెప్పిన కేంద్ర మంత్రి రిజిజు
- మావోయిస్టులకు మద్దతుదారులు తొలి వర్గమన్న రిజిజు
- ఆర్టికల్ 370 అనుకూలంగా ఉండేవారిని రెండో వర్గంగా వెల్లడి
- 'చికెన్ నెక్'ను వేరు చేయాలనుకునేవారు మూడో వర్గమని వివరణ

2

తెలంగాణ పత్రిక : ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో చేసిన 'దిమాగీ నక్సల్స్' వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీ శాయి. అసలు 'దిమాగీ

## విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్

తెలంగాణ పత్రిక : దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు. సోమవారం జిల్లాలోని మనోహ రాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి 2లో





2

## ఎన్‌టీపీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం

## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది



- జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణ
- నిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావు

2

## కొండగట్టు సమీపంలో ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ..



### 20 మందికి తీవ్ర గాయాలు

తెలంగాణ పత్రిక :జిల్లాలోని మల్యాల మండలం కొండగట్టు సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టడంతో బస్సులో ఉన్న సుమారు 20 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. 2

## అబ్బా ! మన వెయ్యికి అక్కడ లక్షా 30 వేలు..

జస్ట్ 3 గంటల్లోనే వెళ్లొచ్చు.. ఈ దేశం గురించి తెలుసుకోండి..



2

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



# పేదల ఆరోగ్యం.. మా బాధ్యత

### పేదల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు.

### టిమ్స్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం

తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే విధంగా వరంగల్‌లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.

### 2027 డిసెంబర్ నాటికి ఆస్పత్రుల నిర్మాణం పూర్తి

2027 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్..

దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డి పల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. స్థానిక పరిశ్రమలకు కూడా ఉద్యోగులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని.. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదు

22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతోనే దరఖాస్తును తిరస్కరించవద్దని మంత్రి సూచించారు. అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలించాలని చెప్పా రు. సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధికా రులను ఆదేశిం చారు. నిజమైన భూ హక్కుదా రులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములను కాపాడా లని సూచించారు. నిషేధిత భూముల అంశంపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొంగు లేటి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్ట్రార్లు ఈ సమావేశానికి హాజర య్యారు. ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులు, ఫిర్యా దులపై అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలు సుకున్నారు. భూ సమస్యలపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు త్వరలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పా టు చేస్తామని మంత్రి తెలిపారు. 22ఏ భూముల విషయంలో నిబంధనల పేరుతో ప్రజల కు అనవసర ఇబ్బందులు కలిగించ కుండా సమస్య లను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

# ఎన్‌టీఏపై రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం

యూజీసీ-నెట్ పరీక్ష నిర్వహణలో ఎన్‌టీఏ లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. "ఎన్‌టీఏ తప్పు చేస్తోంది.. దానికి విద్యార్థులు శిక్ష అనుభవిస్తున్నారు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పరీక్షకు సిద్ధమైన విద్యార్థులు.. మళ్లీ దాని కోసం సమయం, డబ్బు ఖర్చు చేయాల్సి వస్తోందని అన్నారు. విద్యార్థుల విలువైన సమయాన్ని ఎన్‌టీఏ వృథా చేస్తోందని విమర్శించారు. జూన్ 22 నుంచి 30 మధ్య సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ యూజీసీ-నెట్ పరీక్షలు జరిగాయని రాహుల్ గుర్తుచేశారు. దాదాపు రెండు నెలల తర్వాత ఈ మూడు పరీక్షలను రద్దు చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రశ్నపత్రాల్లో తప్పులు చేయడమే కాకుండా.. గతంలో అడిగిన ప్రశ్నలను మళ్లీ ఇచ్చారని ఆరోపించారు. పరీక్ష కోసం దరఖాస్తు చేసి, ఫీజులు కట్టి, దూర ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలకు వెళ్లిన వేలాది మంది అభ్యర్థులు ఇప్పుడు సెప్టెంబర్‌లో మళ్లీ పరీక్ష రాయాల్సి వస్తోం దని పేర్కొన్నారు. "ఇది విద్యార్థులకు పరీక్ష మాత్రమే కాదు. వారి డబ్బు, సమయం, మానసిక ప్రశాంత తను కూడా దెబ్బ తీస్తోంది. చివరకు ఉద్యోగం కూడా దక్కడం లేదు" అంటూ రాహుల్ విమర్శించారు. కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్‌లో తాను విద్యా ర్థులతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని చెప్పానని తెలిపారు. దేశంలో విద్యా వ్యవస్థ కంటే విద్యార్థుల నుంచి డబ్బు, సమయం పిండుకునే వ్యవస్థగా పరిస్థితి మారిందని ఆరోపించారు. అసలు ప్రశ్నకు ఎన్‌టీఏ సమాధానం చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. పరీక్షకు ముందే ప్రశ్నపత్రాలు లీకయ్యాయా? అని ప్రశ్నించారు. పరీక్షల్లో వరుసగా తప్పులు జరుగుతున్నా బాధ్యులపై చర్యలు ఎందుకు ఉండటం లేదని నిలదీశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మొదటి అడుగు మాత్రమేనని, ఎన్‌టీఏ ఉన్నతాధికారులూ బాధ్యత వహించాలని అన్నారు. సెప్టెంబర్‌లో మళ్లీ పరీక్ష రాయనున్న విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాహుల్ చెప్పారు.

# యూపీ ఎన్నికలకు BJP మాస్టర్ ప్లాన్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: బీజేపీ ప్రకటించిన కొత్త జాతీయ కార్యవర్గంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు భారీ ప్రాధాన్యం దక్కింది. కీలక పదవుల్లో యూపీకి చెందిన ఎనిమిది మందికి చోటు కల్పించగా, తెలంగాణ నుంచి ఒక్కరికీ అవకాశం లభించలేదు. 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీజేపీ జాతీయ కార్యవర్గంలో యూపీకి అత్యధిక ప్రాధాన్యత కల్పించినట్లు రాజకీయ విశ్లేషణలు సూచిస్తున్నాయిభారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రకటించిన కొత్త జాతీయ కార్యవర్గాన్ని పరిశీలిస్తే ఆ పార్టీ ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకున్నట్టు స్పష్టంగా అర్థమవుతుంది. నితిన్ నబీన్ తన కొత్త టీమ్‌లో యూపీకి సింహభాగం కట్టబెట్టగా, తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక్కరికి కూడా చోటు కల్పించలేదు. జాబితాలో ప్రధాన కార్యదర్శులుగా ఉన్న హరీష్ ద్వివేది, స్మృతి ఇరానీ, జాతీయ కార్యదర్శులుగా ఉన్న భోలా సింగ్, సంగీత యాదవ్, జాతీయ ఉపాధ్యక్షులుగా ఉన్న రేఖా వర్మ, డా. తారిఖ్ మన్సూర్ ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారే. వీరితో పాటు ఓబీసీ మోర్చా జాతీయాధ్యక్షుడిగా అమర్‌పాల్ మౌర్య, మైనారిటీ మోర్చా జాతీయాధ్యక్షుడిగా కున్వర్ వాషిత్ అలీని నితిన్ నబీన్ ఎంపిక చేశారు. పరిమిత సంఖ్యలో ఏర్పాటు చేసుకున్న జాతీయ కార్యవర్గంలో యూపీ నుంచి ఏకంగా 8 మందికి కీలక బాధ్యతలు అప్పగించడం వెనుక వ్యూహం 2027లో జరగనున్న ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలే అని అర్థమవుతోంది2027లో జరిగే యూపీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. వారిలో ముఖ్యంగా ఓబీసీ మోర్చాకు అమర్‌పాల్ మౌర్యను ఎంపిక చేయడం వ్యూహాత్మకంగా చూడొచ్చు. తెలంగాణకు చెందిన డా. కే. లక్ష్మణ్ స్థానంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓబీసీ నేత అమర్‌పాల్ మౌర్యకు జాతీయ ఓబీసీ మోర్చా పగ్గాలు అప్పగించడం వెనుక ఆ రాష్ట్రంలో సామాజిక సమీకరణాలను బలోపేతం చేసే లక్ష్యం కనిపిస్తోంది. మౌర్య, కుష్వాహ, శాక్య, సైని వంటి ప్రభావవంతమైన వెనుకబడిన వర్గాలను ఆకట్టుకోవడమే లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు తెలుస్తోంది.

**ఈ నియామకం ఎందుకు కీలకం?**

2014 నుంచి యూపీలో బీజేపీకి అండగా నిలిచిన ఓబీసీ ఓటు బ్యాంకులో 2024 లోక్‌సభ ఎన్నికల్లో కొంత చీలిక వచ్చింది. ఓబీసీ వర్గాల్లో యాదవులు సమాజ్‌వాదీ పార్టీ వెంట నిలవగా, యాదవేతర ాదీజ వర్గాలు కాషాయదళానికి వెన్నుదన్నుగా నిలిచాయి. సమాజ్‌వాదీ పార్టీ 'ూణూ' (వెనుకబడిన వర్గాలు, దళిత వర్గాలు, మైనార్టీ వర్గాలు) పేరుతో అమలు చేసిన వ్యూహం 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓటుబ్యాంకుకు గండి పెట్టి గట్టి ఎదురుదెబ్బ తగిలేలా చేసింది. ఈ క్రమంలో తాము చేజార్చుకున్న యాదవేతర ఓబీసీ వర్గాలను మళ్లీ తమవైపు తిప్పుకునే వ్యూహాల్లో కమలనాథులు నిమగ్నమయ్యారు. ఈ క్రమంలోనే మౌర్య వర్గానికి చెందిన రాజ్యసభ సభ్యులు అమర్‌పాల్ మౌర్యను ఎంపిక చేసినట్టుగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.యూపీ రాజకీయాల్లో కేశవ్‌ప్రసాద్ మౌర్య తర్వాత జాతీయ స్థాయిలో మౌర్య సామాజిక వర్గానికి చెందిన కీలక నేతగా అమర్‌పాల్ మౌర్య ఎదిగారు. గతంలో యూపీ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయన, ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో నాన్-యాదవ్ ఓబీసీ ఓట్లను మళ్లీ బీజేపీ వైపు తిప్పుకోవడానికి ఈ నియామకం ఉపయోగపడుతుందని పార్టీ నాయకత్వం భావిస్తోంది.

మరోవైపు కేంద్ర మంత్రిగా పనిచేసిన స్మృతి ఇరానీ 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఓడించి యావద్దేశం దృష్టిని ఆకట్టుకున్నారు. మాటకారితనంతో పార్టీలో మంచి వక్తగా పేరుగాంచిన ఆమె జాతీయ ప్రధాన కార్యదర్శి పదవిని చేపట్టడం ద్వారా యూపీలోనే కాదు దేశవ్యాప్తంగా ఆమె సేవలను పార్టీ మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఆమెతో పాటు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన హరీష్ ద్వివేదికి కూడా జాతీయ ప్రధాన కార్యర్శిగా బాధ్యతలు అప్పగించగా.. యువ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు సంగీతా యాదవ్‌కు జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. మొత్తంగా ఈ జాతీయ బృందంలో 40 ఏళ్ల లోపు వయసున్న వారు 6 గురు, 40--49 ఏళ్ల మధ్య వయసున్న వారు 15 మంది, మరియు 50--59 ఏళ్ల మధ్య వయసున్న వారు 21 మంది ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం

ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలను (బీసీ) కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉద్యోగ అవకాశాలు, రిజర్వేషన్ల విషయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయి నుంచి ప్రతి నాయకుడు కష్టపడి పనిచేయాలని, నాయకుల పనితీరు ఆధారంగానే భవిష్యత్తు గుర్తింపు ఉంటుందని సూచించారు. రాష్ట్రంలో బిసిలకు జరుగుతున్న అన్యాయంపై బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె. లక్ష్మణ్ సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొండగట్టు సమీపంలో ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ..

జిల్లాలోని మల్యాల మండలం కొండగట్టు సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టడంతో బస్సులో ఉన్న సుమారు 20 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఎదురుగా వచ్చిన లారీ ఒక్కసారిగా బస్సును ఢీకొనడంతో భారీగా కుదుపునకు గురైన బస్సులో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాద తీవ్రతకు పలువురు ప్రయాణికులు సీట్ల మధ్య చిక్కుకోవడంతో అక్కడ కొంతసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్నపోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని బస్సు నుంచి బయటకు తీసి, వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా, మరేదైనా కారణం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

## 'దిమాగీ నక్సల్స్'పై రిజిజు వివరణ

'దిమాగీ నక్సల్స్'గా పరిగణించవచ్చని రిజిజు చెప్పారు. ఇక, వేర్పాటువాదులకు మద్దతు ఇచ్చేవారు, ఆర్టికల్ 370కి అనుకూలంగా నిలిచేవారు రెండో వర్గంలోకి వస్తారని పేర్కొన్నారు. దేశ సమైక్యతకు ముప్పు కలిగించే ఆలోచనలను ఆయన ఈ అంశాలతో ముడిపెట్టారు. ఈశాన్య రాష్ట్రాలను దేశంలోని మిగతా ప్రాంతాల నుంచి వేరు చేయాలని కోరుకునేవారు మూడో వర్గమని రిజిజు అన్నారు. సిలిగురి కారిడార్‌ను 'చికెన్ నెక్'గా పిలుస్తారు. పశ్చిమ బెంగాల్‌లోని ఈ ఇరుకైన మార్గమే ఈశాన్య ప్రాంతాలకు దేశంలోని మిగతా ప్రాంతాలతో ప్రధాన అనుసంధానం. దీన్ని విడదీయాలని కోరుకునే వారి గురించి రిజిజు ప్రస్తావించారు. ఆగస్టు 15న ఎర్రకోట నుంచి ప్రసంగించిన మోదీ.. అడవుల్లో సాయుధ నక్సలిజాన్ని అణచివేశామని చెప్పారు. అయితే మావోయిస్టు భావజాలం మరో రూపంలో కొనసాగుతోందని హెచ్చరించారు. అధికార వ్యవస్థలోకి చొరబడిన అలాంటి భావజాలాన్ని గుర్తించి ఒంటరి చేయాలని పిలుపునిచ్చారు. మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత పి. చిదంబరం స్పందిస్తూ తాను 'దిమాగీ నక్సల్'గా గర్విస్తున్నానని అన్నారు. దీంతో వివాదం మరింత ముదిరింది. కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి ఈ పదప్రయోగాన్ని తప్పుబట్టారు. మేధావులు, విమర్శకులను లక్ష్యంగా చేసుకునేందుకే ఇలాంటి పదాలు వాడుతున్నారని ఆరోపించారు. సీపీఐ(ఎంఎల్) నేత దీపాంకర్ భట్టాచార్య కూడా మోదీ వ్యాఖ్యలను విమర్శించారు.

## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి నివాసానికే ఈ పరిస్థితి ఎదురైతే, ఇక సామాన్య ప్రజల గతి ఏమిటి?" అని ప్రశ్నించారు. అసలు ఏ ప్రాతిపదికన ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చారో విచారణ జరపాలని, ఆ జాబితాలో ఉన్న ఆస్తులు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాకు సంబంధించి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదని ఆయన విమర్శించారు.

## తెలంగాణలో SIR ముసాయిదా ఓటర్ల లిస్ట్ విడుదల

మీ ఓటు భద్రంగా ఉందో లేదో సరిచూసుకునే సమయం వచ్చింది. తెలంగాణలో ఎన్నికల సంఘం చేపట్టిన ూ×= ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైంది. ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో డూప్లికేట్లు, అనామలీస్ ఉన్న సుమారు 92 లక్షల మందికి నోటీసులు పంపేందుకు ఈసీ సిద్ధమవుతుంది. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాంతెలంగాణలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అత్యంత కీలకమైన మొదటి దశ విజయవంతంగా పూర్తయింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పారదర్శకమైన, సమగ్రమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ భారీ కసరత్తును నిర్వహించారు. ఈ ప్రక్రియలో భాగంగా అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి మొత్తం 3 కోట్ల38 లక్షల 26 వేల448 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలను అందజేశారు. అందులో 2,64,87,213 మంది, అంటే దాదాపు 78.30 శాతం మంది పత్రాలను పూర్తి చేసి తిరిగి అధికారులకు సమర్పించారు. ఈ విచారణలో సుమారు 2.73 శాతం మంది ఓటర్లు చనిపోయినట్లు తేలగా, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నవారు 6,70,203 మంది (1.98%) ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 92 లక్షల మందికి నోటీసులు డేటా పరిశీలన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లుగా తేలగా, మరో 32 లక్షల మంది సరైన మ్యాపింగ్ చేసుకోలేదని స్పష్టమైంది. దీంతో మొత్తం 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. తాము ఏ కారణంతో నోటీసు ఇస్తున్నామనే విషయాన్ని నోటీసులోనే స్పష్టంగా పేర్కొంటామని అధికారులు వెల్లడించారు. నోటీసులు అందుకున్న పౌరులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వీలైనంత త్వరగా సంబంధిత గుర్తింపు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు సమర్పించి తమ ఓటు హక్కును క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు.

## అబ్బామన వెయ్యికి అక్కడ లక్షా 30 వేలు..

విదేశీ విహారయాత్ర అంటే లక్షల్లో ఖర్చు, నెలల తరబడి ప్లానింగ్ అవసరమని అనుకుంటున్నారా? అయితే ఇది మీ కోసమే.. మన దేశం నుంచి కేవలం మూడు గంటల విమాన ప్రయాణం.. మన వంద రూపాయల నోటు అక్కడ ఏకంగా రూ.13,000 విలువ చేసే కరెన్సీగా మారే ఒక అద్భుతమైన దేశం ఉంది. తక్కువ బడ్జెట్‌లోనే విలాసవంతమైన ఫారిన్ టూర్ అనుభూతిని అందించే ఆ దేశం గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాంవిదేశాలకు వెళ్లి ఆహ్లాదకరంగా గడపాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అయితే అధిక ఖర్చులు, వీసా సమస్యల భయంతో చాలామంది తమ ఫారిన్ టూర్ ప్లాన్స్‌ను వాయిదా వేసుకుంటుంటారు. కానీ ఎక్కువ ఖర్చు లేకుండా, భారత్‌కు అతి సమీపంలో ఉండే ఒక అద్భుతమైన దేశాన్ని తక్కువ బడ్జెట్‌లోనే చుట్టిరావచ్చు. భారత్ నుంచి కేవలం మూడు గంటల విమాన ప్రయాణంతో చేరుకోగల ఆ దేశం గురించి చాలా మందికి పెద్దగా తెలియదు. చారిత్రక వాస్తుశిల్పం, గొప్ప సంస్కృతికి నిలయమైన ఉజ్బెకిస్తాన్ భారతీయ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఇక్కడి కరెన్సీ విలువ భారత రూపాయితో పోలిస్తే చాలా తక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. మన దేశానికి చెందిన ఒక రూపాయి విలువ అక్కడ సుమారు 132 ఉజ్బెకిస్తానీ సోమ్‌లకు సమానం. అంటే మన రూ.100 విలువ అక్కడ ఏకంగా 13,200 సోమ్‌లుగా మారుతుంది. దీనివల్ల లగ్జరీ హోటళ్లలో బస, ఇతర ప్రయాణ ఖర్చులు చాలా తక్కువ ధరలకే పూర్తవుతాయి

**సులభమైన వీసా.. 3 గంటల్లోనే ప్రయాణం**

భారతదేశం నుంచి ఉజ్బెకిస్తాన్ వెళ్లడం చాలా సులభం. ఢిల్లీ, ముంబై నగరాల నుంచి ఉజ్బెకిస్తాన్‌కు నేరుగా విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. కేవలం 3 గంటల్లోనే అక్కడికి చేరుకోవచ్చు. వీసా కోసం రాయబార కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా, భారతీయులకు సులభమైన ఈ-వీసా సదుపాయం కూడా అందుబాటులో ఉంది.

**ఆహార ప్రియులకు పసందైన వంటకాలు**

ఉజ్బెకిస్తాన్ సంప్రదాయ వంటకాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. ముఖ్యంగా ఇక్కడి పులావ్ చాలా ఫేమస్. వీటితో పాటు రకరకాల నాన్‌లు, రొట్టెలు, రుచికరమైన మాంసాహార వంటకాలు లభిస్తాయి. భారత్‌తో ఉన్న సుదీర్ఘ సాంస్కృతిక సంబంధాల కారణంగా శాకాహార ప్రియులకు కూడా తగిన ఆహార ఎంపికలు ఇక్కడ సులభంగా దొరుకుతాయి.తప్పక చూడాల్సిన నీలి గోపుర నగరాలు సమర్‌ఖండ్, బుఖారా వంటి నీలిరంగు గోపురాలతో కూడిన చారిత్రక నగరాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయి. అంతర్జాతీయ స్థాయి విలాసవంతమైన పర్యాటక అనుభవాన్ని, అత్యంత తక్కువ బడ్జెట్‌లో ఆస్వాదించాలనుకునే భారతీయ యాత్రికులకు ఉజ్బెకిస్తాన్ ఒక సరైన గమ్యస్థానం అని చెప్పవచ్చు

# ఎయిడ్స్ నియంత్రణపై విస్తృత ప్రచారం చేయాలి




-ఎయిడ్స్ నియంత్రణ అవగాహన ర్యాలీని ఐడీఓసీ నుంచి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17, తెలంగాణ పత్రిక

ఎయిడ్స్ నియంత్రణపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎయిడ్స్ నియంత్రణపై నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం టోల్ ఫ్రీ నంబర్ 1097, క్యూ ఆర్ కోడ్ తో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ర్యాలీ ఐడీఓసీ నుంచి మొదలై సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌక్ మీదుగా మానేరు వంతెన వరకు చేరుకొని.. తిరిగి ఐడీఓసీకి చేరుకొని ముగించారు. ఈ అవగాహన కార్యక్రమాలు ఈ నెల 12వ తేదీన మొదలు కాగా, ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగనున్నాయి. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎయిడ్స్ నియంత్రణపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ దవాఖానల్లో ఎయిడ్స్ రోగ నిర్ధారణ పరీక్షలు వైద్యం, మందులు, కౌన్సెలింగ్ పై వివరించాలని తెలిపారు. పాజిటివ్ కేసులు వచ్చిన చోట పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. యువత, విద్యార్థులకు అవగాహన సమావేశాలు, పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మగ్దుంపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా బహుమతుల ప్రదానం







-స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతులు

నంగునూరు, ఆగస్టు 17(తెలంగాణ పత్రిక):

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం బహుమతులు అందజేశారు. రాంపూర్ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి అందించిన ఆర్థిక సహాయంతో విజేతలకు బహుమతులు అందించారు. మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మగ్దుంపూర్ సర్పంచ్ పాకాల శ్రీనివాస్, రాంపూర్ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు వాసరి యాదమల్లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మగ్దుంపూర్ సర్పంచ్ పాకాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతోందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరచాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, సమాజం కలిసి ముందుకు రావాలని ఆకాంక్షించారు. రాంపూర్ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం అందిస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి రూ.10 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తానని ప్రకటించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సీనియర్ నాయకుడు వాసరి యాదమల్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగగలరని అన్నారు. విద్యార్థుల విజయాలను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విజేతలకు బహుమతులు అందించి ప్రోత్సహించిన రాంపూర్ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, భైరు సత్తయ్య, దీకొండ గోవర్ధన్, అదిరాల సాయినాథ శర్మ, ముస్కీరు రాజయ్య, తడకంటి రాజు, అనరాజు స్వప్న, రాంపూర్ పంచాయతీ సభ్యుడు వెంకటేశ్, కదారి అమరేందర్ రెడ్డి, వస్పరి అశోక్ తదితరులు పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడంతో పాఠశాలలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. విద్యార్థులు భవిష్యత్తులో మరింత కష్టపడి చదువుతో పాటు క్రీడల్లోనూ ఉన్నత విజయాలు సాధించాలని అతిథులు ఆకాంక్షించారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి

-పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే నగదు చెల్లించాలి

-బీఆర్ఎస్ బోయినిపల్లి మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17, తెలంగాణ పత్రిక




కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే నగదు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం బోయినిపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలిచాయని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో తమ ఆడపిల్లల వివాహాలు నిర్వహించలేని కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా మారాయని పేర్కొన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహం తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ పథకాలను ఎలాంటి కారణాలతోనూ నిలిపివేయకుండా నిరంతరాయంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకుని అర్హత సాధించినప్పటికీ నగదు కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు వెంటనే బకాయి మొత్తాలను విడుదల చేయాలని కోరారు. పెళ్లిళ్లు పూర్తయిన అనంతరం నెలల తరబడి ప్రభుత్వ సాయం కోసం పేద కుటుంబాలు ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ప్రతి లబ్ధిదారుడికి నగదు చెల్లించి వారి కుటుంబాలకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల తరపున పోరాడుతుందని, పేద ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తే చూస్తూ ఊరుకోబోమని కొండయ్య హెచ్చరించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరిన్ని నిరసనలు, ధర్నాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కత్తెరపాక కొండయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ ఎంపీపీ సత్తినేని మాధవ్, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, అనుముల భాస్కర్, కొంకటి శేఖర్, ఈడుగు స్వామి, భీమనాథుని రమేష్, సుద్దాల రవి, బత్తిని కమల్ గౌడ్, కన్నం సాగర్, జంగిడి సంజీవ్, బోయినీ రాజు, గురజాల కోటి, కట్ట లింగయ్య, తొంటి మధుకర్, ఏడపెల్లి తిరుపతి, మల్లారపు చెందు, శంకర్ రావు, రాజేందర్, జీవన్ రెడ్డి, దుస మధు, హుస్సేన్, కమలాకర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# యూసుఫ్ పేటలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు




పాపన్నపేట,ఆగస్టు17: (తెలంగాణ పత్రిక):

పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో సోమవారం రోజు నాగుల పంచమి సందర్భంగా మహిళలు రాజిరెడ్డి అమ్మవారు లక్ష్మినర్సమ్ నిర్మించిన నాగులమ్మ గుడిలో యూసుఫ్ పేట,అరెపల్లి గ్రామాలకు చెందిన భక్తులు ఉదయాన్నే పూజలు,అర్చన కార్యక్రమాలు నిర్వహించారు.అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, కొబ్బరికాయలు పాలతో అభిషేకం చేశారు.ఆలయ పూజారి మంగలి అరవింద్ పూజలు నిర్వహించగా, ఈకార్యక్రమంలో తీగల అంజగౌడ్,సంగారెడ్డి పేట యాదమ్మ,తీగల అవనమ్మ, తీగల రామ గౌడ్,తీగల సంగీత,ఉబిది ,విక్రమ్ రెడ్డి,సంజీవ రెడ్డి,గడ్డమీద సంగ్రాశీ, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా టి ఆర్ నగర్ లో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

-జగిత్యాల టి ఆర్ నగర్ ,ఆగస్టు17: (తెలంగాణ పత్రిక):



జగిత్యాల మండల పరిధిలోని టి ఆర్ నగర్ లో సోమవారం రోజు నాగుల పంచమి సందర్భంగా మహిళలు నాగదేవతకు భక్తులు భక్తి శ్రద్ధలతో ఉదయాన్నే పూజలు,అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, కొబ్బరికాయలు పాలతో అభిషేకం చేశారు. నాగదేవత చల్లగా చూడాలని గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాలాభిషేకం చేశారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఏర్పాటు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.నూతనంగా ఎన్నికైన సిరిసిల్ల పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా సోమిశెట్టి నవీన్, ఉపాధ్యక్షులుగా షేక్ ముస్తఫా, గోట్ల వికాస్, ప్రధాన కార్యదర్శిగా అక్కెనపల్లి మల్లేశం, కోశాధికారులుగా తాళ్ల గణేష్, ఎం.డి. బషీర్ ఎన్నికయ్యారు.సలహాదారులుగా పోతురాజుల రవి, ఎం.డి. అనిష్, భోగసాయి, షేక్ బాబు, ఎదునూరి ప్రశాంత్, ఎదుల్లా భద్ర జహీర్, చిలుక నరసింహ, మల్యాల రాజయ్య, మాచరెడ్డి శివారెడ్డి, ఎం.డి. ఇలియాస్ ఖాయిూతి, హనుమవ్వ, ఎస్.కే. కాసింబి, సింగారం శ్రీనివాస్, బచ్చుపల్లి కుమార్, ఎం.డి. ముఖి పద్మలక్ష్మి, రాజవ్వ, సుందర్ చందు, నరసయ్య రాజు, శంకరులు తదితరులను నియమించారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం నూతన కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# డీఏపీ కోసం బారులు తీరిన రైతులు

తానూర్:17ఆగస్టు(తెలంగాణ పత్రిక)



డీఏపీ కోసం రైతులు బారులు తీరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘానికి సోమవారం,400 డీఏపీ బస్తాలు రావడంతో వివిధ గ్రామానికి చెందిన రైతులు పెద్ద మొత్తంలో వచ్చి వరుసలో నిలబడ్డారు. ఒక్కో రైతుకు 5 బస్తాలు పంపిణీ చేశారు. వరుసలో నిలబడిన రైతులు కొందరికి బస్తాలు లభించక వెనక్కి తిరిగి వెళ్లిపోయారు. అన్నదాతల అవసరాలకు సరిపడా డీఏపీ సరఫరా చేయాలని మండల రైతులు కోరుతున్నారు. బుధవారం రోజు ఇంకో లారీ బస్తాలు వస్తున్నాయి అని సీఈఓ తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే పునరుద్ధరించాలి

-ఎస్. వెంకటేష్



రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 17,తెలంగాణపత్రిక.

హైకోర్టు తీర్పును సాకుగా చూపి పేదింటి ఆడబిడ్డలకు అన్యాయం చేయొద్దని,కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా విమర్శించారు .బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు, కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో ఎం అర్ ఓ కార్యాలయం దగ్గర జరిగిన ధర్నాలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు ప్రతీకగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని వెంకటేష్ ఆరోపించారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపుతూ లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలను రద్దు చేసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా అర్జీల స్వీకరణ

-అర్జీదారుల సమస్యల పరిష్కరించాలి: ఎంపీడీవో శ్రీధర్



తానూర్:17ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ గ్రామాల నుంచి బాధితులు తరలివచ్చారు. సమస్యలపై అర్జీలు ఎంపీడీవో శ్రీధర్,ఎమ్మార్వో మహేందర్ నాథ్,కు సమర్పించి పరిష్కారం చూపాలని అభ్యర్థించారు. అర్జీలు స్వీకరించి సమస్యలు త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎంపీడీవో ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే స్వీకరించిన అర్జీల పైన తీసుకున్న చర్యలను ఆన్లైన్లో పోర్టల్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్వర్డ్ బ్లాక్‌లో భారీగా చేరికలు

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 17 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి పట్టణంలోని బండారి కుంట 19వ వార్డుకు చెందిన పలువురు యువకులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. కుక్క శ్రావణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇస్తూ..19వ వార్డుకు చెందిన మహమ్మద్ షఫీ (మార్కెట్) తన యూత్ సభ్యులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరారు. కొలిపాక శ్రీనివాస్ నాయకత్వంలో పార్టీ కోసం పనిచేస్తామని వారు తెలిపారు. చేరికల సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాలన్నీ ఐక్యంగా నిలిస్తే రాజ్యాధికారం సాధించడం సాధ్యమవుతుందన్నారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుక్క కనకరాజు, పేర్క సాగర్, మెహారాజ్, కుక్క చరణ్, మాచర్ల సాగర్, పేర్క సాయి నరేష్, శ్రావణ్, సృజిత్, గనీ, విజయ్, శ్రీనాథ్, తిరుమల్, నవాబ్, ఎండీ గౌస్, ఇంతియాజ్ ఖాన్, ఎండీ అహ్మద్, ఎండీ సోను, షకీల్, ఆఫీజు, చంద్ పాషా, నవీద్ హజార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి







-విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్యపై అవగాహన కల్పించాలి

-ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి

-సుల్తానాబాద్ ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ. ఆర్.ఐ.ఈ.ఎస్ బాలికల డిగ్రీ కళాశాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 17 ( తెలంగాణ పత్రిక )

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.సుల్తానాబాద్ మండలంలోని ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్.ఐ.ఈ.ఎస్ బాలికల డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలోని చాంబర్ ఆఫ్ డ్రీమ్స్ ను ప్రారంభించి,డార్మిటరీ, వంటగది, తరగతి గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, కెరీర్ అవకాశాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు భవిష్యత్ ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

**విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందించాలి**

విద్యార్థులకు వారి ఆసక్తులు, సామర్థ్యాలకు అనుగుణంగా కెరీర్ గైడెన్స్ అందించాలని సూచించారు. ఉన్నత విద్య, వివిధ కోర్సులు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పీజీ కోర్సులకు సంబంధించిన అవకాశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టరేట్ ద్వారా టాస్క్ సహకారంతో విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం, శిక్షణ అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. టాస్క్ రీజినల్ సెంటర్, వీ హబ్ ద్వారా అందిస్తున్న వివిధ కోర్సులు, శిక్షణా కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**అకడమిక్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్‌పై దృష్టి**

విద్యార్థులు అకడమిక్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధి అవకాశాలను పొందేందుకు నైపుణ్యాలు ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులు తమ విద్యతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడే నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీఓ మణిదీప్తి, కళాశాల ప్రిన్సిపాల్ వనజతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ నాయకులు ధర్నా

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 17.





ఆంధ్ర పాలకుల డైరెక్షన్లో రేవంత్ పాలన తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర పాలకుల డైరెక్షన్లో ముందుకు సాగుతున్నారని కోటగిరి మండల బిఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. సోమవారం కోటగిరి తాహసిల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఆదేశాల మేరకు ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను తొలగించే కుట్రలను సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని బి ఆర్ ఎస్ మండల నాయకులు తెల్ల రవికుమార్ విమర్శించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తొలగించి ఆయన ఆనవాళ్లను తొలగించే కుట్రలను సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు.గతంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు క్రమంలో ఆంధ్ర పాలకులు తెలంగాణ ఏర్పాటు అవుతే అంధకారమే మిగులుతుందని విమర్శలు చేశారని పదేళ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచింది అని అన్నారు అభివృద్ధి ఆనవాళ్లను చెరిపి వేసేందుకు ఆంధ్ర పాలకులు చేస్తున్న కుట్రలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో పావులు కదుపుతున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయన గురువు చంద్రబాబు గురుదక్షిణ కోసం తెలంగాణను అంధకారం చేస్తూ వెనక్కి నెడుతున్నారని మండిపడ్డారు. ఆంధ్ర పాలకుల కుట్రలను తెలంగాణ ప్రాంత ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలలో రేవంత్ పాలనపై అవగాహన కల్పించి ఆయన కుట్రలో కుతంత్రాలను ప్రజలకు వివరించాలి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆంధ్ర పాలకులు చేస్తున్న కుట్రలన్నింటినీ ప్రజలకు తెలియజేసి రాబోయే రోజులలో సీఎం రేవంత్ రెడ్డిని గద్ద దింపాలి అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగించకపోతే మహిళలతో కలిసి రోడ్లపైకి వచ్చి ఆందోళనలు ఉద్ధృతం చేస్తాము అన్నారు. అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి వెనకాడబోము అన్నారు. అనంతరం తాహసిల్దార్ గంగాధర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. తక్షణమే ప్రభుత్వానికి నిరసన కార్యక్రమాల నివేదికలు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు మోరే కిషన్ మాజీ ఎంపీటీసీలు ఫారుక్ శివకాంత్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు దేవేందర్ కప్ప సంతోష్ నజీర్ కుమ్మరి లక్ష్మి శంకర్ గౌడ్ ఆంజనేయులు కర్ణ గజేందర్ మసూద్ కుమ్మరి హనుమాన్లు చిన్న అరవిందు గంగా ప్రసాద్ గౌడ్ వడ్ల ఉమాకాంత్ జలాల్ కమ్మరి గగన్ రుద్రంగి సందీప్ మంజునాథ్ కమ్మరి విజయ్ వడ్ల శ్రీనివాస్ కన్నం సాయిలు పాషా బాయ్ బేగరి మారుతి మామిడి నవీన్ పాలగంగారం మేత్రి గంగాధర్ కప్ప జై సూర్య గూడు సాబ్ శివ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, ఆగష్టు 17 (తెలంగాణ పత్రిక):

ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ జరిపి పరిష్కారించాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక నుండి అన్ని ఫైల్స్ కలెక్టరెట్ ఆఫీసు ద్వారా మాత్రమే పంపాలని జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్ సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు



-స్కిల్ యూనివర్సిటీకి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను అనుసంధానం చేయొద్దు
-లాటరల్ ఎంట్రీ కొనసాగించాలి
-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17, తెలంగాణ పత్రిక

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి అనుసంధానం చేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ డిమాండ్ చేశారు. సోమవారం సిరిసిల్ల అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది విద్యార్థులతో కళాశాల నుంచి గేటు వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం మానవహారం, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కుర్ర రాకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సాంకేతిక విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పేరుతో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లడం సరికాదన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీకి అప్పగించవద్దని, ఐటీఐ, ఏటీసీలతో కలిసి డిప్లొమా కోర్సులను అనుసంధానం చేసేలా తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు తక్కువ ఫీజుతో నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంతో పాటు ల్యాబ్‌లు, వర్క్‌షాప్‌లు, హాస్టళ్లకు అవసరమైన నిధులు కేటాయించి మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు. లాటరల్ ఎంట్రీ విధానాన్ని రద్దు చేయడం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని రాకేష్ అన్నారు. ప్రస్తుతం పాలిటెక్నిక్ పూర్తిచేసిన విద్యార్థులకు ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో నేరుగా ప్రవేశం పొందే అవకాశం ఉందని, ఈ విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. లాటరల్ ఎంట్రీని రద్దు చేస్తే విద్యార్థులు అదనంగా ఒక సంవత్సరం చదవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను సాంకేతిక విద్యాశాఖ పరిధి నుంచి తొలగించడం, ఉద్యోగులను ఇతర శాఖల్లో విలీనం చేయడం వంటి చర్యలను ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యను కాపాడాల్సిన ప్రభుత్వం పీపీపీ విధానాన్ని ప్రోత్సహించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు.జీవో నంబర్ 97లోని అంశాలను పూర్తిగా విద్యార్థులకు బహిర్గతం చేయాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే విద్యార్థులతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బర్రెకుల శ్రీహరి, జిల్లా నాయకులు భూక్య సందీప్, పూర్ణచంద్, ప్రణయ్ కుమార్, శివతేజతో పాటు పలువురు విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సత్య సాయి సుజల స్రవంతి ట్రస్ట్ వెన్నెల సెంటర్ ప్రారంభోత్సవం

-ముఖ్యఅతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

తెలంగాణ పత్రిక ఆగస్టు 17 జగిత్యాల జిల్లా ప్రతినిధి

జగిత్యాల పట్టణం టి ఆర్ నగర్ సమీపమున శ్రీ సత్య సాయి సుజల స్రవంతి ట్రస్ట్ వెల్నెస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య గారు జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ గారు జగిత్యాల మున్సిపల్ చైర్మన్ వాణి గారు డాక్టర్ల బృందం రాజారం గ్రామ సర్పంచ్ విజయ్ ముదాం చంద్రయ్య 10 వాడు కౌన్సిలర్ చాంద్ పాషా జగిత్యాల జిల్లా



కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జెల్లా రవీందర్ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల నిర్వీర్యానికి కాంగ్రెస్ కుట్రలు



-కళ్యాణ లక్ష్మి షాదీముభారక్ పథకాలను అమలు చేయాలి
-ఆడబిడ్డలకు మేనమామలా ఎంతో మందికి పెళ్లి చేసిన నాయకుడు కెసిఆర్
-జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించిన బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 17 ( తెలంగాణ పత్రిక )

కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కళ్యాణ లక్ష్మీ ,షాది ముబారక్ పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలమేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈ ధర్నాలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందనివిమర్శించారు. పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు



సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ఉదాసీనతకు నిదర్శనమని ఆయన అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం విడుదల చేయాలని, అర్హులైన వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, దోచుకోవడం దోచుకోవడమే పనిగా ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు పెట్టుకున్నారని. ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని. కోట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ ఇబ్బంది పడకూడదనే ఆలోచనతో ఒక మేనమామలా కెసిఆర్ కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమందికి ఆర్థికంగా సహాయపడ్డారని. 2023 ఎన్నికల సమయంలో కెసిఆర్ కేవలం లక్ష మాత్రమే ఇస్తున్నారు కాంగ్రెస్ పార్టీ గెలిచిన రోజు నుంచి లక్షతో పాటు తులం బంగారం కూడా ఇస్తానని ఆడబిడ్డలను నమ్మబలికి నేడు అధికారంలోకి వచ్చాక హామీని అమలు చేయకపోగా..ఇప్పటికే అమలులో ఉన్న పథకాన్ని ప్రశ్నార్థకంగా మార్చేశారని. గ్రామాల్లో ఆడబిడ్డలు కాంగ్రెస్ నాయకులను నిలదీస్తుంటే ఏం చెయ్యాలో తెలియని పరిస్థితుల్లో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని. తులం బంగారం భారం నుంచి తప్పించుకోవడం కోసమే ఈ పథకాన్ని నిలిపివేయడానికి



కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆలస్యం లేకుండా ఆర్థిక సహాయం విడుదల చెయ్యడంతో పాటు. హైకోర్టు కేసులో ప్రభుత్వం తీసుకున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం హామీని ఎప్పుడు,ఎలా అమలు చేస్తుందో స్పష్టమైన ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ పథకాలను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేసినా లేదా రద్దు చేసే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ఆడబిడ్డలు, వారి కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారనిహెచ్చరించారు ధర్నా అనంతరం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మార్కలక్ష్మణ్, కొయ్యడ సతీష్, పెంచాల శ్రీధర్, విక్రం తదితర నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జటా శంకర ఆలయం వద్ద అన్నదానం



ముధోల్: 17ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని బొగడ వాడకట్టు కు చెందిన మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జటా శంకర ఆలయం వద్ద సోమవార అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టా రు. శ్రావణ సోమవారం పురస్కరించుకుని ఆలయంలో శివునికి ప్రత్యే క పూజలను చేశారు. ఈ సందర్భం గా రైతులు మాట్లాడుతూ ప్రతి యే టా శ్రావణ సోమవారాన్ని పురస్క రించుకొని ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాలను చేపట్టడం జరుగు తుందన్నారు. ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పుష్కలంగా పండి ఆయురారోగ్యా లతో ఉండాలని మొక్కులను తీర్చు కున్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు



ముధోల్: 17ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండలకేంద్రమైన ముధోల్ తో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం నాగుల పంచమి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు కొత్త వస్త్రాలు ధరించి గ్రామ సమీపంలో గల పుట్టలో పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తమ సోదరుల కండ్లను పాలతో కడిగి నిండు నూరేళ్లు ఆ యురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు. గ్రామాల్లోని ఆలయాల్లో నాగుల పంచమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. స్థానిక పురాతన ఆలయమైన శ్రీ జఠశంకర ఆలయం, శ్రీ పశు పతినాథ్ శివాలయంలో పూజలు నిర్వహించేందుకు భక్తులు తరలివచ్చారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల నిర్వహణ

-జిల్లాలోని బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు
-జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి

పెద్దపల్లి,ప్రతినిధిఆగష్టు 17 ( తెలంగాణ పత్రిక )

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఆగస్టు 18వ తేదీన మంగళవారం నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారుపెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 9.30 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సామాజిక సమానత్వం, బహుజనుల ఆత్మగౌరవం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం, ఆయన చూపిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని,ఈ వేడుకలకు జిల్లాలోని బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను వెంటనే అమలు చేయాలి: బీఆర్ఎస్ నాయకురాలు డాక్టర్ రమాదేవి

తానూర్: 17ఆగస్టు(తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో ఆడబిడ్డల పెళ్లిలకు ఇస్తున్న కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ నాయకురాలు డాక్టర్ రమాదేవి అన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయ ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ మహేందర్ నాథ్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమ ంలోబీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విష్ణువ ర్ధన్ రెడ్డి, నాయకులు గోపాల్ స్వామి, గజేందర్ పాటిల్, షానవాజ్ ఖాన్, సంజు రెడ్డి,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు





# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 17 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం ఉదయ్ నగర్ కు చెందిన కే.నర్సమ్మ తనకు సొంత ఇల్లు భూమి లేదని నిరుపేద వికలాంగురాలిని, తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ అధికారికి రాస్తూ పెద్దపల్లి లో ఉన్న ఖాళీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అలాట్ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ మండలం, కొదురుపాక గ్రామానికి చెందిన కోంద్ర అశోక్ 4,5 సంవత్సరాలుగా పక్షపాతంతో బాధ పడుతున్నానని తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని తన భార్యకు అవుట్సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం కాపుల పల్లి గ్రామానికి చెందిన పి. శంకర్ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన పి. కొమురయ్య తాను సాదా బైనమాలు దరఖాస్తు పెట్టుకున్నానని అందులో కొన్ని వివరాలు తప్పుగా ఉన్నాయని వాటిని సరిచేసి తన భూమి సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

-ప్రభుత్వం బాధ్యత వహించాలి...
-మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి.



పాపన్నపేట. ఆగష్టు. 17: (తెలంగాణ పత్రిక)

ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో పాపన్నపేట గ్రామపంచాయతీ కారోబార్ ఆకుల కృష్ణ ప్రాణం పోయిందని, దీనికి ప్రభుత్వం బాధ్యత వహించి కుటుంబాన్ని ఆదుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల మండల పరిధిలోని యూసుపేట శివార్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన కరోబారు ఆకుల కృష్ణ కుటుంబ సభ్యులను, సోమవారం నాడు పాపన్నపేటలో పరామర్శించి ఓదార్చారు. సందర్భంగా మాట్లాడుతూ మెదక్ నుండి పాపన్నపేట ప్రధాన రహదారి అక్కడక్కడ గుంతల మయమైంది. ఈ గుంతలతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఆకుల కృష్ణ ప్రమాదానికి రోడ్డు గుంతే ప్రధాన కారణమన్నారు. ఈ ప్రమాదానికి ప్రభుత్వం బాధ్యత వహించి కృష్ణ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీలో కారోబార్ గా కృష్ణ విధులు నిర్వహిస్తు మరణించినందున పంచాయతీరాజ్ శాఖలో కానీ , ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ లో కానీ కృష్ణ భార్యకు ఉద్యోగం కల్పించాలన్నారు. వీరి వెంట బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోతే దార్ మల్లన్న. మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మహిపాల్. మాజీ ఏడుపాయల డైరెక్టర్లు కిషన్ రెడ్డి. సుంకరి కృష్ణ. కుమ్మరి పోచయ్య. నాయకులు . బి కొండ రాములు. బాల్ రాజ్. రంగంపేట శీను. టప్ప రాములు. తదితరులు ఉన్నారు..

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను తక్షణమే కొనసాగించాలి: మాజీ ఎమ్మెల్యే మెచ్చా

-ఆడబిడ్డల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: దమ్మపేట నిరసనలో బీఆర్ఎస్ ధ్వజం
-తులం బంగారం హామీ ఏమైంది?
-దమ్మపేట ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆందోళన
-పథకాల పునరుద్ధరణ డిమాండ్: నిలిచిపోయిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సాయాన్ని వెంటనే విడుదల చేయాలని బి ఆర్ స్ డిమాండ్ చేసింది.
-కేసీఆర్ పాలన ప్రశంస: ఆడబిడ్డలకు మేనమామలా అండగా నిలిచిన మాజీ సీఎం కేసీఆర్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నార్థకంగా మార్చిందని విమర్శించారు.
-హామీల అమలుపై నిలదీత: ఎన్నికల్లో ఇచ్చిన రూ. లక్ష ఆర్థిక సాయంతో పాటు
-'తులం బంగారం' హామీని ఎప్పుడు, ఎలా అమలు చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.





తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగష్టు 17

దమ్మపేట: కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం దమ్మపేట ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు నాయకత్వంలో చేపట్టిన ఈ ఆందోళన అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వం ఆడబిడ్డల పెళ్లిళ్లకు మేనమామలా నిలబడి సహాయం అందిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాలను నిలిపివేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన తులం బంగారం హామీని తప్పించుకునేందుకే ప్రభుత్వం ఈ వ్యాపకానికి ఒడిగట్టిందన్నారు. పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారులందరికీ వెంటనే నిధులు విడుదల చేయాలని, అలాగే హైకోర్టు కేసు విషయమై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి భారమైందా

- మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ఆరోపణ
-కళ్యాణలక్ష్మి షాదీముభారక్ రద్దుకు రేవంత్ రెడ్డి కుట్ర పన్నారు





జగిత్యాల టౌన్, ఆగష్టు 17 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్ ఆధ్వర్యంలో బీడీ కార్మికులకు వయో వృద్ధులకు కొత్త పెన్షన్లు అందించడంతో పాటు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకులు వృద్ధులు బీడీ కార్మికులు కళ్యాణలక్ష్మి లబ్ధిదారులతో కలిసి నల్ల రిబ్బన్ మరియు బీడీలు చూడుతు నిరసన తెలిపి ఆర్డిఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకానికి ఎగనామం పెట్టే ఎగవేతల రేవంత్ రెడ్డిగా మారారని చురకలు అంటించారు. కళ్యాణలక్ష్మి పథకానికి కోర్టు స్టే ఇస్తే దానికి ప్రభుత్వం తరఫున కూడ కౌంటర్ దాఖలు చేయకుండ జాప్యం చేయడానికి మర్మం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఆడ బిడ్డలంటే రేవంత్ రెడ్డికి ఎందుకింత అక్కసు అని అడిగారు. కెసిఆర్ మేనమామ లాగా ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం కింద 75 వేల నుండి మొదలుకొని లక్ష 116 ఇచ్చారని గుర్తు చేశారు. కెసిఆర్ మీద కక్షతో ఎలాగైన అధికారంలోకి రావాలని కళ్యాణలక్ష్మి కింద లక్ష రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తామని ఆశ చెప్పి తులం బంగారం సంగతి పక్కన పెడితే కనీసం లక్ష రూపాయలు ఇచ్చే పరిస్థితిలో లేరని ఇద్దేవా చేశారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నాడని రైతు బీమా దళిత బంధు లాంటి అనేక సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని ఆమే నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లు ఇస్తే చాలు అని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 2500 ఇస్తానని ఎన్నికల సమయంలో మీరే హామీ ఇచ్చారు కద అని వంద రోజుల్లో అమలు చేస్తానన్న హామీలు రెండున్నర సంవత్సరాలైన కూడ ఒక్క హామీ అమలు చేయలేదని తెలిపారు. మహిళలతో పెట్టుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని పథకాల అమలు చేయకపోతే మహిళలతో కలిసి భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఆడికేశ్ లింగమయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు

– ఆలయ చైర్మన్ ముమ్మలనేని రాజశేఖర్ దంపతులు



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 17.

కోటగిరి మండలంలోని బస్వాపూర్ గ్రామంలోనీ నాగేంద్ర పూర్ శివార్లో గల అడిగేష్ లింగమయ్య ఆలయంలో నాగుల పంచమి పండుగను పురస్కరించుకొని శ్రావణమాసం మొదటి సోమవారం నాడు ఆలయదాత ఆలయ చైర్మన్ ముమ్మలనేని రాజశేఖర్ పద్మశ్రీ వీణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులందరికీ నాగుల పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు చుట్టుపక్క గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలను తీర్చుకున్నారు. భక్తుల కోసం అన్నదాతగా బస్వాపూర్ పుట్ట సత్తిబాబు సునీత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వీరికి ఆలయ కమిటీ చైర్మన్ ముమ్మలనేని రాజశేఖర్ పద్మశ్రీ వీణ చేతుల మీదుగా ఘనంగా సన్మానించి, ఆలయ అర్చకుల చేత సత్తిబాబు సునీత దంపతులకు ఆశీర్వాదాన్ని అందజేశారు. వారు వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గన్నారం సర్పంచ్ దేగాం హనుమంతు కొత్తపల్లి సహకార సంఘం వైస్ చైర్మన్ వెనిగళ్ళ సుధీర్ కుమార్ ఆలయ కార్యనిర్వహణ సభ్యుడు హనుమంతరావు పటేల్ పూజారి బస్వరాజ్ అప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐ.టి.డి.ఏ.



ఏటూరునాగారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరీతగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకి ప్రాజెక్ట్ అధికారి లెనిన్ వత్సల్ టోప్పో ఐ.ఏ.ఎస్. ఐ.టి.డి.ఏ ఏటూరు నాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (25) ధరఖాస్తులు ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ ఏటూరునాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి, ఆగష్టు 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు వి. విక్టర్, ఎన్.వై. గిరి, శిక్షణ కలెక్టర్ రవితేజ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 52 ఫిర్యాదులు, అందాయి. ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా విచారణ నిర్వహించి, నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో పరిశీలన అవసరమైన అంశాలను స్వయంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత రికార్డుల్లో నమోదు చేసి, దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
-ప్రజలు తమ వ్యక్తి గత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

జగిత్యాల, ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక):





మల్యాల గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన 48 నూతన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ కేసుల ఛేదనలో ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి పట్టణం ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు. ప్రజల రక్షణకు నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాల పాత్ర అమూల్యమైన సాధనాలని ప్రతి వీధి ప్రతి మూలన కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం నిందితులను పట్టుకోవడం చాల వేగంగా జరుగుతోంది తెలిపారు. ఈ మధ్య కాలంలో మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో సీసీ కెమెరాలు నిందితుని గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికే జగిత్యాల మెట్ పల్లి ధర్మపురి కోరుట్ల మల్యాలలో పెద్ద మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు చోరీలు గొడవలు రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు రికార్డ్ అయి పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టులు కోర్టులో నిందితులకు శిక్షలు పడటం జరిగిన అనేక ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల సీఐ రాజ్ కుమార్ ఎస్సై సందీప్ కుమార్ గ్రామ సర్పంచ్ బోట్ల జయప్రసాద్ ఉప సర్పంచ్ కట్కం వినయ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

-భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 17 ( తెలంగాణ పత్రిక )





పట్టణంలో నాగుల పంచమి పండగ ఘనంగా జరుపుకున్నారు. నాగదేవతలను భక్తిశ్రద్ధలతో పూజించేందుకు మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో ఆయా ప్రాంతాల్లోని నాగుల కట్టలు, పుట్టల వద్దకు తరలివచ్చారు. సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు మహిళలు ఉదయాన్నే స్నానం చేసి పెద్దపల్లి పట్టణంలోని, శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న నాగుల పుట్ట వద్దకు వెళ్లి పాలు, వడపప్పు, చలిమిడి నైవేద్యంగా సమర్పించి పూజలు చేస్తారు.శ్రావణ మాసంలో వచ్చే ఈ పండుగ రోజున నాగదేవతలను, శివుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. నాగుల పంచమి రోజున నాగదేవతలను పూజిస్తే కుటుంబానికి శుభం కలుగుతుందని, సుఖసంతోషాలు, ఆరోగ్యం కలగాలని భక్తుల విశ్వాసం. అన్నదానంపండుగ సందర్భంగా ఆలయం వద్ద భక్తులు, పేదలకు మహా అన్నదానం ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్,గందు రంగయ్య, బుధ గడ్డ సంపత్, పోతని పురుషోత్తం, ముక్కెర రాజేశం, నూనె పరమేశ్వర్, పోగుల మహేష్, గుడికందుల రాజు, మున్సిపల్ కౌన్సిలర్, దొడ్డుపల్లి జగదీష్, గోపగాని సార య్య గౌడ్, నక్క సతీష్, అటిక సమ్మ య్య, గర్రెపల్లి సంపత్, మహేష్ రావు, చంద్రగిరి లక్ష్మీకాంత్, భూత గడ్డ అజయ్, బొంపల్లి రమేష్,చందగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం, సీఎంఆర్ బకాయిలపై కఠిన చర్యలు

-38 మంది రైస్ మిల్లర్ల వద్ద రూ.238 కోట్ల మేర బకాయిలు
-7 క్రిమినల్ కేసులు నమోదు, ఒకరిపె పీడీ యాక్ట్ అమలు.
-31 మిల్లుల్లో పంచనామా కొనసాగింపు
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 17 ( తెలంగాణ పత్రిక )



ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం తీసుకుని, నిబంధనల ప్రకారం సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించకుండా బకాయిలు పెట్టిన రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్‌కు సంబంధించి 38 మంది రైస్ మిల్లర్ల వద్ద సుమారు రూ.238 కోట్ల మేర బకాయిలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం, తరలింపు, లెక్కల్లో చూపకపోవడం తదితర అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, రికార్డులను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే ప్రభుత్వ ధాన్యం విషయంలో 7 క్రిమినల్ కేసులు నమోదు చేయగా, ఒకరిపై పీడీ యాక్ట్ కేసు కింద చర్యలు తీసుకున్నట్లుతెలిపారు. మరో 31 రైస్ మిల్లుల్లో ప్రభుత్వ ధాన్యం నిల్వలు, సీఎంఆర్ డెలివరీ, సంబంధిత రికార్డులపై పంచనామా ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు.ప్రభుత్వ ధాన్యం ప్రజాధనం ద్వారా కొనుగోలు చేసిన ఆస్తి అని, కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లర్లకు అప్పగించిన ధాన్యాన్ని నిబంధనల మేరకు మిల్లింగ్ చేసి, నిర్ణీత సీఎంఆర్‌ను ఎఫ్‌సీఐ/టీజీఎస్‌సీఎస్‌సీఎల్‌కు అందించాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అప్పగించిన ధాన్యాన్ని లెక్కల్లో చూపకుండా ఉంచడం, ఇతర అవసరాలకు మళ్లించడం లేదా సీఎంఆర్‌ను అందించకుండా బకాయి పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి గ్రామంలోని లక్ష్మి ఇండస్ట్రీస్‌పై ఆగస్టు 6న నిర్వహించిన తనిఖీలో ప్రభుత్వ ధాన్యం నిల్వలు భౌతికంగా అందుబాటులో లేనట్లు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. 2023-24 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి మొత్తం 7,493.610 మెట్రిక్ టన్నుల ధాన్యం డిఫాల్ట్‌గా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, 25 శాతం పెనాల్టీతో కలిపి రూ.24.18 కోట్ల మేర డిఫాల్ట్ మొత్తంఉన్నట్లు పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో సంబంధిత మిల్లర్ ప్రభుత్వ ధాన్యాన్ని సక్రమంగా లెక్కించకపోవడం, సీఎంఆర్‌ను అందించకపోవడం వంటి అంశాలపై టీజీఎస్‌సీఎస్‌సీఎల్ జిల్లా మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసలు రికార్డులు, ధాన్యం అప్పగింత వివరాలు, సీఎంఆర్ డెలివరీ రికార్డులు, రవాణా వివరాలు, భౌతిక తనిఖీ నివేదికలను పరిశీలించి పూర్తి వివరాలను నిర్ధారించనున్నట్లు పేర్కొన్నారు.కొన్ని మిల్లుల వద్ద గత సీజన్లకు సంబంధించిన ప్రభుత్వ ధాన్యం కూడా భౌతికంగా అందుబాటులో లేనట్లు గుర్తించిన నేపథ్యంలో, సంబంధిత రికార్డులను పరిశీలించి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బకాయిల విషయంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా తనిఖీలు, పంచనామాలు, రికార్డుల పరిశీలన నిరంతరం కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి రావాల్సిన సీఎంఆర్‌ను సకాలంలో అందించడంతో పాటు, బకాయిలను పూర్తిగా వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, బకాయిల వసూలు, రెవెన్యూ రికవరీ తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి

-ముధోల్ ఏంపీవో శివకుమార్

ముధోల్:ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక)



పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగా న్ని పూర్తిగా నిషేధించాలని ముధోల్ ఎంపీవో శివకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధో ల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణా నికి తీవ్ర నష్టం వాటిల్ల డంతో పాటు కాలుష్యం పెరుగుతోందని పేర్కొన్నా రు.ప్రజలు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లకు బదులుగా క్లాత్ బ్యాగులు, కాగితపు సంచులు, పునర్వినియోగ వస్తువులను ఉపయోగించాలని సూచించారు. సింగిల్ ప్లాస్టిక్ ను దుకాణల్లో, వ్యాపార యజమానులు ఉపయోగించినట్లయితే మొదటిసారి రూ.500 నుండి 5వేల వరకు జరిమానాలు విధించడంతో పాటు దుకాణాల లైసెన్స్ లను రద్దు చేయడం జరుగుతుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలన్నారు

# ముసాయిదా ఓటర్ల జాబితా--2026 ప్రచురణ

-జిల్లాలోని 1,127 పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ.
-ఓటర్లు తమ పేరు, వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలి.
-సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు అవకాశం.
-అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి
-జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 17

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా--2026ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అంకిత్ సోమవారం విడుదల చేశారు. జిల్లాలోని మొత్తం 1,127 పోలింగ్ కేంద్రాల్లో ప్రజల పరిశీలన కోసం ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు ఆయన తెలిపారు. సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు వీఆర్వోలు), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్ఓలు) కార్యాలయాల పరిధిలో కూడా ముసాయిదా ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు . జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 27 మండలాలు ఉన్నాయని, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 8,63,413 మంది జనరల్ ఎలక్టర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. వీరిలో 4,19,558 మంది పురుషులు, 4,43,805 మంది మహిళలు, 50 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని వివరించారు. అదేవిధంగా 28 మంది ఎన్నారై ఎలక్టర్లు, 723 మంది సర్వీస్ ఓటర్లు నమోదై ఉన్నారని, అన్ని కేటగిరీలను కలిపి జిల్లాలో మొత్తం 8,64,164 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా 110-పినపాక (ఎస్టి) నియోజకవర్గంలో 1,74,854 మంది జనరల్ ఎలక్టర్లు, 2 మంది ఎన్నారై ఎలక్టర్లు, 197 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. 111-ఇల్లెందు (ఎస్టి) నియోజకవర్గంలో 1,94,860 మంది జనరల్ ఎలక్టర్లు, 4 మంది ఎన్నారై ఎలక్టర్లు, 274 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 117-కొత్తగూడెం నియోజకవర్గంలో 2,15,639 మంది జనరల్ ఎలక్టర్లు, 14 మంది ఎన్నారై ఎలక్టర్లు, 152 మంది సర్వీస్ ఓటర్లు, 118-అశ్వారావుపేట (ఎస్టి) నియోజకవర్గంలో 1,44,770 మంది జనరల్ ఎలక్టర్లు, 6 మంది ఎన్నారై ఎలక్టర్లు, 50 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు వివరించారు. 119-భద్రాచలం (ఎస్టి) నియోజకవర్గంలో 1,33,290 మంది జనరల్ ఎలక్టర్లు, 2 మంది ఎన్నారైఎలక్టర్లు, 50 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఓటరు తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఓటరు పేరు జాబితాలో లేకపోవడం, ఓటరు వివరాల్లో ఏదైనా తప్పు లేదా పొరపాటు ఉండటం, అర్హత లేని వ్యక్తి పేరు ఓటర్ల జాబితాలో నమోదై ఉండటం వంటి అంశాలను గుర్తించినట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సాయిదా ఓటర్ల జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలను 17.08.2026 నుంచి 16.09.2026 వరకు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిర్ణీత గడువులో సంబంధిత వీఆర్వో/ఏఈఆర్ఓ అధికారులకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను దాఖలు చేయవచ్చని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో పేరు చేర్పు, తొలగింపు లేదా వివరాల సవరణకు సంబంధించి అవసరమైన దరఖాస్తులను సంబంధిత వీఆర్వో/ఏఈఆర్ఓ/ బి ఎల్ వోలను సంప్రదించి సమర్పించాలని సూచించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు లేకపోవడం, ఓటరు వివరాల్లో ఏదైనా తప్పు ఉండటం లేదా అర్హత లేని వ్యక్తి పేరు నమోదై ఉండటం వంటి అంశాలపై ప్రజలు నిర్ణీత గడువులో అభ్యంతరాలు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలుకు అవసరమైన సహాయం కోసం సంబంధిత వీఆర్వో/ ఏ ఈ ఆర్ వో/బి ఎల్ వో లను సంప్రదించవచ్చని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, ఓటర్ల వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా ఉండేలా ఎన్నికల అధికారులు చర్యలు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి, అవసరమైన సందర్భాల్లో నిర్ణీత గడువులోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సమర్పించాలని ఆయన కోరారు.

# నిరాశ్రయుల వృద్ధాశ్రమానికి రూ.24,300 విరాళం

**-మల్యాల అభివృద్ధి కమిటీ దుబాయ్ గ్రూప్ సభ్యులకు యువ చైతన్య దీపం ఫౌండేషన్ కృతజ్ఞతల్ను**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 15వ వార్డు చెక్కపల్లి రోడ్ హన్మక్కపల్లిలో యువ చైతన్య దీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాశ్రయుల వృద్ధాశ్రమానికి మల్యాల అభివృద్ధి కమిటీ దుబాయ్ గ్రూప్ సభ్యులు మానవతా దృక్పథంతో రూ.24,300 విరాళాన్ని అందజేశారు. ఆశ్రమంలో వృద్ధులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన సభ్యులను ఫౌండేషన్ నిర్వాహకులు అభినందించారు. చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన మల్యాల అభివృద్ధి కమిటీ దుబాయ్ గ్రూప్ సభ్యులు ఆశ్రమానికి నేరుగా చేరుకుని ఈ విరాళాన్ని యువ చైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతికి అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ సేనాపతి మాట్లాడుతూ.. ఆశ్రమంలోని బాత్రూం డోర్ల ఏర్పాటు, అవసరమైన ఎలక్ట్రికల్ వైరింగ్ పనులు, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఈ మొత్తాన్ని వినియోగించనున్నట్లు తెలిపారు.నిరాశ్రయులైన వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ వారికి అవసరమైన వసతులు సమకూర్చేందుకు ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలకు మల్యాల అభివృద్ధి కమిటీ దుబాయ్ గ్రూప్ స్పందించడం అభినందనీయమని శేఖర్ సేనాపతి పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా ఆశ్రమ అవసరాలను తెలుసుకుని స్పందించడంతో పాటు నేరుగా ఆశ్రమానికి వచ్చి విరాళం అందించడం స్ఫూర్తిదాయకమన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా విరాళం అందజేసిన మల్యాల అభివృద్ధి కమిటీ దుబాయ్ గ్రూప్ సభ్యులు గడ్డమీది లక్ష్మణ్, మేకల జయరాజు, లోక నరసయ్య, మల్యాల ప్రతిభ విద్యాలయం స్కూల్ చైర్మన్ గంగాధర్లను యువ చైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతి ఘనంగా సన్మానించారు.అలాగే మల్యాల అభివృద్ధి కమిటీ దుబాయ్ గ్రూప్‌ను స్థాపించిన బండపెల్లి దేవయ్య, అధ్యక్షులు మర్రి అంజయ్య, నేదురి బాబు, ఉపాధ్యక్షులు పార్టీ శీను, తుం వెంకటేష్, క్యాషియర్లు రండి కిషన్, గడ్డమీది భూమయ్య, ప్రధాన కార్యదర్శి పులి పరశురాం, అడ్డగట్ల లక్ష్మణ్, సలహాదారులు లోక నరసయ్య, మండే సోమయ్యతో పాటు గ్రూప్ సభ్యులందరికీ ఫౌండేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సమాజంలో ఆపన్నులకు, నిరాశ్రయులకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న మల్యాల అభివృద్ధి కమిటీ దుబాయ్ గ్రూప్ సభ్యుల సేవా స్ఫూర్తిని పలువురు అభినందించారు.

# గ్రీవెన్స్ డేలో 21 ఫిర్యాదులు స్వీకరణ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి మొత్తం 21 ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే గ్రీవెన్స్ డే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి ఫిర్యాదులను స్వీకరించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కారంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా పరిష్కారం పొందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా పెంపొందించే విధంగా అధికారులు పనిచేయాలని ఎస్పీ సూచించారు.

# టీబీ నివారణలో ముందస్తు గుర్తింపు, సమర్థవంతమైన చికిత్సపై ప్రత్యేక దృష్టి

**-మొబైల్ టెస్టింగ్ యూనిట్లు, డిజిటల్ ఎక్స్‌రే, నాట్ పరీక్షలతో ముందస్తు గుర్తింపు**
**-నిక్షయ్ పోషణ్ యోజన, సీఎస్ఆర్ నిధులతో టీబీ బాధితులకు పోషకాహార సహాయం**
**-టీబీ నియంత్రణలో విశేష ఫలితాలు సాధించిన పెద్దపల్లి జిల్లాకు జాతీయ పురస్కారం**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 17 ( తెలంగాణ పత్రిక )

టీబీ (క్షయ) నివారణలో ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్స, పోషకాహార సహాయం అందించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మార్గదర్శకత్వం, పాలనాపరమైన మద్దతుతో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టీబీ నియంత్రణకు పలు చర్యలు చేపట్టారు. సంచార వైద్య వాహనాలు, అధునాతన డిజిటల్ ఎక్స్‌రే యంత్రాలు, నాట్ పరీక్షా పరికరాలను వినియోగిస్తూ విస్తృతంగా స్క్రీనింగ్, పరీక్షలు నిర్వహించి టీబీ కేసులను ముందస్తుగా గుర్తించారు.

**ముందస్తు గుర్తింపులో అధునాతన సాంకేతికత వినియోగం**

టీబీ కేసులను తొలిదశలోనే గుర్తించేందుకు కృత్రిమ



మేధస్సు ఆధారిత సాంకేతికతను వినియోగించారు. చిన్న పరిమాణంలో సులభంగా తరలించగల పోర్టబుల్ ఏఐ సాంకేతికత కలిగిన ఎక్స్‌రే పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చి అనుమానిత కేసులను వేగంగా గుర్తించే ప్రక్రియను బలోపేతం చేశారు.

మొబైల్ టెస్టింగ్ యూనిట్ల ద్వారా ప్రజలకు చేరువగా పరీక్షలు నిర్వహించడంతో పాటు, తెమడ పరీక్షల్లో అత్యంత ఖచ్చితత్వంతో పనిచేసే నాట్ పరికరాల ద్వారా టీబీ నిర్ధారణను వేగవంతం చేశారు. దీంతో జిల్లాలో టీబీ వ్యాప్తిని సమర్థవంతంగా నియంత్రించేందుకు అవకాశం కలిగింది.

**టీబీ బాధితులకు పోషకాహార సహాయం**

టీబీ నిర్ధారణ అయిన బాధితులకు ఉచిత వైద్య సేవలతో పాటు పోషకాహార సహాయం అందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నిక్షయ్ పోషణ్ యోజనతో పాటు కార్పొరేట్ సంస్థల సీఎస్ఆర్ నిధుల సహకారంతో టీబీ బాధితులకు నెలవారీగా పోషకాహార కిట్లను అందించారు.

**జాతీయ స్థాయిలో పెద్దపల్లి జిల్లాకు పురస్కారం**

కేంద్ర ఆరోగ్య శాఖ నిర్వహించిన 100 రోజుల టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో 100 శాతానికి పైగా స్క్రీనింగ్, నాట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి టీబీ నియంత్రణలో విశేష ఫలితాలు సాధించారు. ఈ కృషికి గుర్తింపుగా జిల్లాకు జాతీయ స్థాయిలో పురస్కారం లభించింది.

**సమిష్టి కృషితోనే విజయం**

జిల్లా యంత్రాంగం, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, మై భారత్ వాలంటీర్ల సమన్వయంతో చేపట్టిన సమిష్టి కృషి వల్లే టీబీ నియంత్రణలో ఈ విజయాన్ని సాధించగలిగామని అధికారులు తెలిపారు. ప్రజల్లో టీబీపై అవగాహన పెంపొందించడంతో పాటు అనుమానిత లక్షణాలు ఉన్నవారు సకాలంలో పరీక్షలు చేయించుకునేలా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# డప్పు కొట్టే మాదిగలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలి

**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు టీఎంఆర్పీఎస్ వినతి**

కొత్తగూడెం, ఆగస్టు 17: తెలంగాణ పత్రిక.



డప్పు కొడుతూ తరతరాలుగా సంప్రదాయ కళను కొనసాగిస్తున్న మాదిగ కళాకారులకు నెలకు రూ.5 వేల పెన్షన్ మంజూరు చేయాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎంఆర్పీఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి వినతిపత్రం అందజేశారు. టీఎంఆర్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకులు ఎమ్మెల్యేను కలిసి మాదిగల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డప్పు కొట్టే మాదిగ కళాకారులకు నెలకు రూ.5 వేల పెన్షన్ అందించాలని, మాదిగ దండోరా ఉద్యమకారులకు 200 గజాల చొప్పున స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా అర్హులైన దళితులకు 'అంబేద్కర్ అభయహస్తం' పథకం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సానుకూలంగా స్పందిస్తూ మాదిగల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు జీడి శ్రీనివాస మాదిగ (జె. శ్రీను), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మచ్చ పృథ్వీరాజ్ మాదిగ, టీఎంవైఎస్ జిల్లా అధ్యక్షుడు బొమ్మెర అశోక్ మాదిగతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో రూ.24.18 కోట్ల ధాన్యం పక్కదారి

**-ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్**

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 17 ( తెలంగాణ పత్రిక )

ప్రభుత్వానికి అందించాల్సిన కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని సీ ఎం ఆర్ అందించకుండా, రూ. 24.18 కోట్ల విలువైన ధాన్యాన్ని పక్కదారి పట్టించిన కేసులో ఇద్దరు రైస్ మిల్లు భాగస్వాములను సుల్తానాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్లో పెద్దపల్లి డిసిపి భూక్యరాంరెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి గ్రామంలోని యం ఎస్ లక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లుకు కిమ్స్ కే యం ఎస్ 2023-24 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ టీజీ ఎస్సిఎస్సి ఎల్ ద్వారా 10,015.636 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం అప్పగించారు. నిబంధనల ప్రకారం మిల్లు



యాజమాన్యం ప్రభుత్వానికి 6,662.880 మెట్రిక్ టన్నుల సీ ఎం ఆర్ బియ్యాన్ని అందజేయాల్సి ఉండగా, కేవలం 1,577.289 మెట్రిక్ టన్నులు మాత్రమే అందించారు. సుల్తానాబాద్‌లోని బాలికల డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్? ఇంకా 5,020.719 మెట్రిక్ టన్నుల బియ్యం (7,493.610 మెట్రిక్ టన్నుల ధాన్యంతో సమానం) బకాయి పడ్డారు. దీని విలువ రూ. 24,18,59,070గా నిర్ధారించారు.?ఈ నెల 6వ తేదీన పౌర సరఫరాల శాఖ అధికారులు మిల్లులో భౌతిక తనిఖీలు చేపట్టగా, నిల్వ ఉండాల్సిన ధాన్యం స్టాక్ మిల్లు ప్రాంగణంలో ఏమాత్రం కనిపించలేదు. ధాన్యాన్ని దారి మళ్లించి దుర్వినియోగానికి పాల్పడినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.?దీనిపై పెద్దపల్లి జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తానాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన రైస్ మిల్లు మేనేజింగ్ పార్టనర్ రేణికుంట మధు (ఏ-1), పార్టనర్ రేణికుంట రవీందర్ రెడ్డి (ఏ-2) లను సోమవారం ఉదయం 10 గంటలకు పోలీసులు అరెస్ట్ చేశారు.?నిందితులపై దీనీ చట్టంలోని వివిధ సెక్షన్లతో పాటు ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ (1955), తెలంగాణ రైస్ (కస్టమ్ మిల్లింగ్) ఆర్డర్ (2015) కింద కేసు లు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు డీసీపీ పెద్దపల్లి డిసిపి తెలిపారు

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్ట్17:

ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారులు సమర్పించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 28 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించి 03, ఇందిరమ్మ ఇండ్లకు 05, పెన్షన్లకు 07, ఇతర శాఖలకు సంబంధించినవి 13



దరఖాస్తులు ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను



పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి విశేష స్పందన

**-మూడు అర్జీలను స్వీకరించిన అధికారులు**

**ముధోల్: 17ఆగస్టు(తెలంగాణ పత్రిక)**





మండల కేంద్రంలోని మండ ల ప్రజా పరిషత్ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నోడల్ అధికారి లవ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజావాణిలో మూడు అర్జీలు వచ్చినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను రాతపూర్వకంగా దరఖాస్తు ఇచ్చినట్లయితే సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతి సమస్యపై సంబంధిత శాఖల అధికారులు సోమవారం కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సమస్యలను వెను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీలత, ట్రాన్స్కో ఏఈ శ్రీకాంత్, వ్యవసాయ అధికారి రచన,సీడీపీవో రాజశ్రీ, మిషన్ భగీరథ ఏ ఈ హరిచందన, మండల విద్యాధికారి రమణారెడ్డి, పశువైద్యాధికారి రవీందర్, ఎంపీవో శివకుమార్, హౌసింగ్ ఏ ఈ మనోజ్ తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**-ఎస్కేఎం నాయకుల పిలుపు**

**-అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతిపత్రం సమర్పణ**

**తెలంగాణ పత్రిక, దమ్మపేట (ఆగస్టు 17)**



కేంద్ర ప్రభుత్వం స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) నాయకులు పిలుపునిచ్చారు. అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్, యూరోపియన్ యూనియన్ దేశాలతో కేంద్రం కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను (ఎఫ్ టి ఏ) నిరసిస్తూ, రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక, సామాజిక సంక్షోభాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు ఎస్కేఎం ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఎస్కేఎం నాయకులు అమర్లపూడి రాము, దొడ్డ లక్ష్మీనారాయణ, సుంకిపాక ధర్మ, గోకినపల్లి ప్రభాకర్, మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**ముఖ్యమైన పాయింట్లు & డిమాండ్లు:**

?హామీల ఉల్లంఘన: ఢిల్లీ సరిహద్దుల్లో 385 రోజుల పాటు సాగిన చారిత్రాత్మక పోరాటంలో 736 మంది రైతులు అమరులయ్యారని గుర్తుచేశారు. రైతు ఉద్యమ తీవ్రతకు దిగివచ్చి 2021 నవంబర్ 19న మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసిన కేంద్రం, అదే ఏడాది డిసెంబర్ 9న ఇచ్చిన లిఖితపూర్వక హామీలను నేటికీ నెరవేర్చకపోవడం దారుణమన్నారు. కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) చట్టం: 2014 మేనిఫెస్టోలో ప్రధాని మోదీ ఇచ్చిన మాట ప్రకారం, అన్ని పంటలకూ స్వామినాథన్ కమిషన్ "సి 2o50%" ఫార్ములా ఆధారంగా చట్టబద్ధమైన కనీస మద్దతు ధరను కల్పించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ & ఉచిత విద్యుత్: పెరిగిన సాగు ఖర్చులతో నష్టపోతున్న పేద, మధ్యతరగతి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు సమగ్ర రుణమాఫీ చేయాలని, విద్యుత్ ప్రైవేటీకరణ యత్నాలను తక్షణమే విరమించుకోవాలని స్పష్టం చేశారు. ఆదాయ అసమానతలు: ఒకవైపు కార్పొరేట్ కంపెనీలకు రూ.లక్షల కోట్లు రుణమాఫీ చేస్తూ, మరోవైపు సామాన్యులను పక్కనపెడుతున్నారని మండిపడ్డారు. 2026 ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం దేశంలోని 1% సంపన్నుల వద్ద 40% సంపద కేంద్రీకృతమై ఉంటే, దిగువన ఉన్న 50% మంది ప్రజలు కేవలం 15% ఆదాయంతో జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులు, కార్మికులు, శ్రామిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కేఎం నాయకులు కల్లూరి కిషోర్, పండూరి వీరబాబు, చిరంజీవి, కురసం ముత్యాలరావు, చెన్నారావు, కేశవరావు, బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్, సోయం నాగేశ్వరరావు, సోయం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘం సభ్యుడి కుటుంబానికి ఆర్థిక భరోసా

**-అనారోగ్యంతో మృతి చెందిన సభ్యుడి భార్యకు రూ.80 వేలు**

**-అభయ నిధి, ఇన్సూరెన్స్ క్లెయిమ్ కింద మంజూరు**

**నంగునూరు, ఆగస్టు 17(తెలంగాణ పత్రిక):**



పొదుపు సంఘాల్లో సభ్యత్వం పొందిన కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా సంఘాలు పని చేస్తున్నాయని పురుషుల పొదుపు సంఘాల సమితి అధ్యక్షుడు కడారి తిరుపతి రెడ్డి అన్నారు. సభ్యుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభయనిధి, ఇన్సూరెన్స్ పథకాలు మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన రాగీరు బాలరాజు నంగునూరు పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడిగా కొనసాగుతూ గత ఏప్రిల్ నెలలో అనారోగ్యంతో మృతి చెందారు. సంఘం నిబంధనల ప్రకారం ఆయన నామినీగా ఉన్న భార్య రాగీరు రాజేశ్వరికి మొత్తం రూ.80,000 క్లెయిమ్ మొత్తాన్ని అందజేశారు. ఇందులో అభయనిధి కింద రూ.10,000లు, ఇన్సూరెన్స్ కింద రూ.70,000లు కలిపి మొత్తం రూ.80,000ను మృతుడి భార్యకు అందించారు. ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి కొంత మేరకు భరోసా ఇస్తుందని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కడారి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పురుషుల పొదుపు సంఘాల ద్వారా సభ్యుల్లో పొదుపు అలవాటును పెంపొందిస్తున్నామని చెప్పారు. అనుకోని ఆపదలు ఎదురైనప్పుడు వారి కుటుంబాలకు అండగా నిలిచేలా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. సభ్యుడు మృతి చెందిన సమయంలో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అభయనిధి, ఇన్సూరెన్స్ వంటి పథకాలు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ప్రతి సభ్యుడు సంఘం అందిస్తున్న భద్రతా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నంగునూరు పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు రాజపేట గోపాల్ మాట్లాడుతూ సభ్యుల కుటుంబాలకు అవసరమైన సమయంలో సంఘం అండగా ఉంటుందని తెలిపారు. సభ్యత్వంతో పాటు పొదుపు, పరస్పర సహకారం, కుటుంబ భద్రతకు సంఘాలు ప్రాధాన్యం ఇస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు పురుషుల పొదుపు సంఘం ఉపాధ్యక్షుడు ఆరె శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు దేవులపల్లి నర్సింగరావు, మల్లేశం, మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. క్లెయిమ్ మొత్తాన్ని అందుకున్న రాగీరు రాజేశ్వరి సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుడి మృతితో కుటుంబానికి ఏర్పడిన ఆర్థిక లోటును కొంత మేర పూడ్చేందుకు రూ.80 వేల ఆర్థిక సహాయం అందించడం ద్వారా నంగునూరు పురుషుల పొదుపు సంఘం సభ్యుల కుటుంబాలకు తమ వంతు భరోసాను చాటింది.

# ప్రజల అర్జీలతో బిజీబిజీగా ప్రజావాణి

**-మంగపేట మండల కేంద్రంలో 42 దరఖాస్తుల స్వీకరణ**

**మంగపేట,ఆగస్టు17(తెలంగాణ పత్రిక)**



మంగపేట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల అర్జీలతో బిజీబిజీగా సాగింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు.ప్రజావాణికి వివిధ శాఖలకు చెందిన 35 మంది అధికారులు హాజరై ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 42 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో భద్రు తెలిపారు. మండలంలోని దాదాపు 25 గ్రామాల నుంచి ప్రజలు వ్యక్తిగత, గ్రామీణ సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు క్యూలైన్లలో వేచి ఉన్నారు. కార్యక్రమం ప్రారంభంలో స్పందన కొంత మందకొడిగా ఉన్నప్పటికీ, మధ్యాహ్నం సమయానికి దరఖాస్తుదారుల సంఖ్య పెరిగింది.నిర్దేశిత సమయం ముగిసినప్పటికీ ప్రజలు అర్జీలతో రావడంతో అధికారులు గడువు అనంతరం కూడా వినతులను స్వీకరించారు. సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రజలకు భరోసా కల్పించారు.ప్రజలు తమ దీర్ఘకాలిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజావాణిని సద్వినియోగం చేసుకున్నారు.

# విదేశీ కలుపు జాతి మొక్కల నిర్మూలనపై అవగాహన కల్పించాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**




**కామారెడ్డి, ఆగస్టు 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆక్రమణ జాతి కలుపు మొక్కలను గుర్తించి నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఈకో ఫాన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆక్రమణ జాతి కలుపు మొక్కల గుర్తింపు, నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు వి. విక్టర్, ఎన్ వై గిరి, అసిస్టెంట్ కలెక్టర్ రవి తేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఆక్రమణ జాతి కలుపు మొక్కలను అధికారులు, సిబ్బంది గుర్తించి తొలగించారు. ఆక్రమణ జాతి మొక్కల వ్యాప్తిని అరికట్టాలనే సంకల్పానికి ప్రతీకగా ఈకో ఫాన్ సొసైటీ రూపొందించిన 'థంబ్స్ డౌన్' సంకేతాన్ని కార్యక్రమంలో పాల్గొన్న వారంతా ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఆక్రమణ జాతి కలుపు మొక్కలు పంటల ఉత్పాదకతను తగ్గించడంతో పాటు స్థానిక వృక్షజాతుల పెరుగుదలను అడ్డుకుంటాయని, జీవ వైవిధ్యానికి హాని కలిగిస్తాయని తెలిపారు. నీటి వనరులు, వ్యవసాయ భూములు, అటవీ ప్రాంతాల్లో వీటి వ్యాప్తిని ప్రారంభ దశలోనే గుర్తించి నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి శాఖ అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. ఆక్రమణ జాతి మొక్కల నిర్మూలన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించాలని, ప్రజల్లో కూడా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈకో ఫాన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మేట్టు సాయి సంపత్ మాట్లాడుతూ, ఆక్రమణ జాతి కలుపు మొక్కల వల్ల వ్యవసాయం, అటవీ ప్రాంతాలు, నీటి వనరులు, జీవ వైవిధ్యంపై కలిగే ప్రతికూల ప్రభావాలను వివరించారు. వీటి నిర్మూలనకు ప్రభుత్వ శాఖలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకో ఫాన్ సొసైటీ రాష్ట్ర సమన్వయకర్త తలారి విక్రమ్ తెలంగాణలో సాధారణంగా కనిపించే ప్రధాన ఆక్రమణ జాతి కలుపు మొక్కలను గుర్తించే విధానాన్ని వివరించారు. ప్రతి శాఖ తమ కార్యాలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం అధికారులు, సిబ్బంది ఆక్రమణ జాతి కలుపు మొక్కల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. స్థానిక జీవ వైవిధ్యాన్ని పరిరక్షించేందుకు అవగాహన కార్యక్రమాలను కొనసాగించాలని నిర్ణయించారు.

# అంగన్‌వాడీ టీచర్ పోస్టుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభం

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు జిల్లాలో అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభమైంది. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను సమర్పించాల్సి ఉంటుంది.

**వేములవాడ ప్రాజెక్టులో 12 పోస్టులకు 350 దరఖాస్తులు**

వేములవాడ ప్రాజెక్టు పరిధిలో 12 అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు మొత్తం 350 దరఖాస్తులు అందాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 18, 19 తేదీల్లో సీడీపీవో కార్యాలయంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నారు.

**సిరిసిల్ల ప్రాజెక్టులో 43 పోస్టులకు 1,125 దరఖాస్తులు**

సిరిసిల్ల ప్రాజెక్టు పరిధిలో 43 ఖాళీలకు మొత్తం 1,125 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు ఆర్డీవో కార్యాలయ సముదాయానికి ఎదురుగా ఉన్న కమ్యూనిటీ హాల్‌లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. 18వ తేదీ: ఇల్లంతకుంట, వీర్నపల్లి మండలాలు

19వ తేదీ: ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాలు

20వ తేదీ: గంభీరావుపేట, తంగళ్లపల్లి మండలాలు

21వ తేదీ: సిరిసిల్ల పట్టణ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరు కావాలి.

వెరిఫికేషన్ ప్రక్రియ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. అభ్యర్థులు నిర్ణయించిన తేదీల్లో తప్పనిసరిగా హాజరై ఒరిజినల్ సర్టిఫికెట్లను చూపించి, రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను సమర్పించాలని అధికారులు సూచించారు.

**దళారులను నమ్మొద్దు.. పైరవీలకు తావులేదు**

అంగన్‌వాడీ టీచర్ల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరుగుతుందని అధికారులు తెలిపారు. అభ్యర్థులు దళారులను, పైరవీకారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. టీచర్ పోస్టుల ఎంపిక పూర్తిగా అభ్యర్థుల అర్హత, ప్రతిభ ఆధారంగానే జరుగుతుందని, ఎలాంటి పైరవీలకు అవకాశం లేదని స్పష్టం చేశారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై అశ్రద్ధ వహిస్తే సహించే ప్రసక్తే లేదు!?

-విద్యాలయంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి ఎందుకు తీసుకోరాలేదు.?

- అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ కె.హైమవతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి , ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక):

విద్యార్థుల ఆరోగ్యంపై అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ కె. హైమవతి అధికారులను ఘాటుగా హెచ్చరించారు. సోమవారం మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదివారం రోజున పలువురు బాలికలు అస్వస్థతకు గురైన కారణాలను ఆరా తీయ్యగా... డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని, మురికి నీరు బయటికి వెళ్లేందుకు సరైన వసతి లేక అక్కడే నిలిచాయాని, సెప్టిక్ ట్యాంక్ సైతం దాదాపు నిండిందని పలు సమస్యలు వలన విద్యార్థులు అస్వస్థకి గురయ్యారని ప్రాథమికంగా అంచనా వేసినట్లు డిఈఓ కలెక్టర్ కి తెలిపారు. విద్యాలయంలో వైద్య శిబిరం నిర్వహించామని, శాంపిల్స్ కలెక్ట్ చేస్తున్నామని, చుట్టూ బ్లీచింగ్ చేశామని, సీక్ అయిన ప్రతి ఒకరికి మంచి వైద్యం అందిస్తామని డిఇఓ తెలిపారు. విద్యాలయంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి ఎందుకు తీసుకోరాలేదని జిల్లా కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంపై అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. డ్రైనేజీ వ్యవస్థ పటిష్టం చేయడం కోసం స్థానిక సర్పంచ్ గ్రామపంచాయతీ అధికారులు అందరూ సహకారంతో మురుగునీరు సులభంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యాలయ ప్రాంగణంలో ఎక్కడ కూడా వర్షపు నీరు నిలిచే ప్రాంతంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, భవనం పైన వాటర్ ట్యాంకులు తరచూ శుభ్రం చేసుకోవాలని, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ ఎప్పటికప్పుడు చేసుకోవాలని, అంటు వ్యాధులు సోకకుండా విద్యార్థులకు అవగాహన కల్పించాలని, డిఈఓ ను ఆదేశించారు. స్టోర్ రూమ్ వంట గదిలోకి వెళ్లి విద్యార్థులకు నాణ్యమైన ఆహారపదర్థాలతో రుచికరంగా వండి వేడివేడిగా వడ్డించాలని, ఏదో మీ ఇష్టానుసారంగా ఏది పడితే అది పెడుతూ విద్యార్థుల అనారోగ్యానికి గురిచేస్తే సహించేది లేదని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని, విద్యాలయ ఉపాధ్యాయులు, వంట సిబ్బందిని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు మీ చేతిలో ఉందని, వారు తల్లిదండ్రుల నుండి దూరంగా వచ్చి మీ మీద నమ్మకంతో ఇక్కడ చదివిస్తున్నారని ఆ నమ్మకాన్ని కాపాడే బాధ్యత మీ పైననే ఉందని, సక్రమంగా విధులు నిర్వహించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఇంచార్జీ డిఈఓ రమేష్, సెక్టోరియల్ అధికారి రామస్వామి, కెజీబివి నోడల్ ఆఫీసర్, తహసీల్దార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాలువలకు నీరందించాలని రైతుల రాస్తారోకో



ఇల్లంతకుంట, ఆగస్టు 17 తెలంగాణ పత్రిక

మద్యమానేరు జలాశయం నుండి కుడి కాలువ ద్వారా కాలువలకు నీటిని విడుదల చేసి సాగునీరందించాలని డిమాండ్ చేస్తూ పంతడుపుల, మేకను పల్లె, పాండలపురం గ్రామాల రైతులు సోమవారం వంతడుపుల బ్రిడ్జి వద్ద రాస్తారోకో నిర్వహించారు. వరి నార్లు ముదిరిపోతున్నాయని, వెంటనే నీరు విడుదల చేయాలని రైతులు నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ రాచకొండ సురేష్, ఎంపీడీవో వై. శశికళ సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే నీటిని విడుదల చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బిఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్ట్ 17:

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు (కేటీఆర్) ఆదేశాల మేరకు, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపు మేరకు ఎండి ఖాజా పాషా ఆధ్వర్యంలో ఏటూరు నాగారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన మరియు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే 'కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్' పథకాలను నిలిపివేయడాన్ని మరియు అన్నదాతలకు అండగా నిలిచే 'రైతు భీమా' పరిహారాన్ని అందజేయకపోవడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీగా బయలుదేరగా, పోలీసులు ర్యాలీని మధ్యలోనే అడ్డుకున్నారు. పోలీసుల ఆంక్షలను నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపైనే బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి, పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ధర్నా కార్యక్రమం పూర్తయిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,తాడూరి రఘు మరియు ఇతర ముఖ్య నాయకులు స్థానిక మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు పోలీసులతో అణచివేత చర్యలు





ప్రతిపక్షాలు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అణచివేసే కుట్ర చేస్తోందని, శాంతియుతంగా చేపడుతున్న ర్యాలీలను అడ్డుకోవడంప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనని మండిపడ్డారు. పేదల పథకాలపై కక్ష సాధింపు: కేసీఆర్ హయాంలో పేద ఇంటి ఆడపడుచు పెళ్లికి కొండంత అండగా నిలిచిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే పక్కన పడేసిందని, నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు చెక్కులు ఇవ్వకపోవడం దారుణమన్నారు రైతు భీమాను గాలికి వదిలేశారు: రైతుల కుటుంబాలకు భరోసానిచ్చే 'రైతు భీమా' పథకాన్ని కూడా నిర్లక్ష్యం చేస్తూ, మరణించిన రైతుల కుటుంబాలకు పరిహారం అందకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు.బి నిలిచిపోయిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, రైతు భీమా పరిహారాన్ని తక్షణమే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏటూరు నాగారం గడ్డ నుంచి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బి కార్యక్రమంలో ఎండి ఖాజా పాషా ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి తాడూరి రఘు , కర్ర రవీందర్, మాదరి రామయ్య, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు,జాడి బోజారావు, కూనూరు చిరంజీవి, బెడక రమేష్, రావిలాల పోశయ్య, గండ పెల్లి నర్సయ్య, వావిలాల రాంబాబు, వార్డ్ మెంబర్ నాగరాజు,కొండాయి చిన్ని, రామకృష్ణ, గంప కిరణ్, ఏం పెల్లి రాజు, వావిలాల కిషోర్, దేపాక శ్రీరామ్, నాగ సాగర్, కాత యాదగిరి, పెంచికల లక్ష్మీనారాయణ, రామటెంకి రాజకుమార్, రమేష్, సాగర్, కట్టుకూరి రాఖి, ఎర్రల సారయ్య, జాడి రాజు, మాదరి మధు, పాలకుర్తి విజయ్, పాలకుర్తి శ్రీను, జనగం సారయ్య, తో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ--2026లో ముసాయిదా ఓటర్ల జాబితా

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్ట్ 17:

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం--2026లో భాగంగా 109-ములుగు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను సోమవారం ప్రచురించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. 109-ములుగు నియోజకవర్గ పరిధిలోని 308 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో మొత్తం 2,09,128 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో 1,01,964 మంది పురుష ఓటర్లు, 1,07,143 మంది మహిళా ఓటర్లు, 21 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రతి ఓటరూ తమ పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. అర్హత కలిగిన పౌరుల పేరు ముసాయిదా జాబితాలో లేకపోయినా, ఇప్పటికే నమోదైన ఓటర్ల వివరాల్లో ఏవైనా తప్పులు, మార్పులు ఉన్నా నిర్ణీత గడువులోగా సంబంధిత



దావాలు, అభ్యంతరాలు సమర్పించవచ్చని తెలిపారు. ఓటర్ల జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు ఫారం-6, నమోదుపై అభ్యంతరం లేదా పేరు తొలగింపునకు ఫారం-7, ఓటరు వివరాల్లో సవరణలు చేసుకోవడానికి లేదా నివాసం మారిన సందర్భంలో నమోదు మార్పు కోసం ఫారం-8ను ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఓటర్లు తమ దావాలు, అభ్యంతరాలను నేరుగా తమ పరిధిలోని లిబూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)లికు సమర్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఈసీఐనెట్ యాప్ లేదా ఓటర్ సర్వీస్ పోర్టల్ ద్వారా కూడా సంబంధిత దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు. ఆఫ్‌లైన్‌లో దావాలు, అభ్యంతరాలను ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, 109-ములుగు నియోజకవర్గ పరిధిలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాలు, అన్ని పోలింగ్ కేంద్రాలలో సమర్పించవచ్చని తెలిపారు. దావాలు, అభ్యంతరాల సమర్పణకు సెప్టెంబర్ 16వ తేదీ వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, ఓటర్ల వివరాలు ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండేలా ప్రత్యేక సమగ్ర సవరణ--2026 ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. 109-ములుగు నియోజకవర్గ ప్రజలందరూ ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి తమ పేరు, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని, అవసరమైన సందర్భంలో సెప్టెంబర్ 16వ తేదీలోగా ఫారం-6, ఫారం-7 లేదా ఫారం-8 ద్వారా దావాలు, అభ్యంతరాలు సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు కోరారు.

# అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి



-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ఐడీఓసీలో 136 దరఖాస్తుల రాక

-రెవెన్యూ డివిజన్ కార్యాలయాలకు 09

-ఎంపీడీఓ కార్యాలయాలకు మొత్తం 107 దరఖాస్తుల రాక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17, తెలంగాణ పత్రిక

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణి మొత్తం 136 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 02 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 07 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

**మండలాల్లో స్వీకరణ**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించార. మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు.. బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 11, చందుర్తి మండలం 02, ఇల్లంతకుంట మండలం 07, గంభీరావుపేట మండలం 07, కోనరావుపేట మండలం 15, ముస్తాబాద్ 18, రుద్రంగి మండలం 0, తంగళ్లపల్లి మండలం 20, వీర్నపల్లి మండలం 08, వేములవాడ అర్బన్ మండలం 07, వేములవాడ రూరల్ మండలం 05, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 07 చొప్పున వచ్చాయి. మండల, డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఐడీఓసీ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.



# మల్లికార్జున ఖర్గేను అవమానించిన బీజేపీ నాయకులను కఠినంగా శిక్షించాలి

-జగిత్యాల జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుమాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా నిరసన

జగిత్యాల, ఆగష్టు 17 (తెలంగాణ పత్రిక):



ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రామ్‌లీలా మైదానంలో ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే పాల్గొన్న కార్యక్రమం అనంతరం ఆ వేదికను గంగాజలంతో శుద్ధి చేశారనే ఆరోపణలను జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్య దేశంలో ఒక జాతీయ స్థాయి రాజకీయ నాయకుడిని కుల మత వివక్ష భావ జాలంతో అవమానించడం సరికాదని ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలో ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ 16 వ వార్డు కౌన్సిలర్ దూమాల రాజకుమార్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా దూమాల రాజకుమార్ మాట్లాడుతూ ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దేశంలోని కోట్లాది మంది కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకత్వం వహిస్తున్న అత్యున్నత స్థాయి నాయకుడని అలాంటి నాయకుడు పాల్గొన్న వేదికను ఆయన వెళ్లిన అనంతరం గంగాజలంతో శుద్ధి చేయడం అత్యంత అవమానకరమైన బాధాకరమైన చర్యని ఇది కేవలం ఖర్గే గారిని అవమానించడం మాత్రమే కాదు సామాజిక సమానత్వం మానవ గౌరవం రాజ్యాంగ విలువలను అవమానించడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు సమాన గౌరవం కల్పించింది. కులం మతం వర్గం ఆధారంగా ఎవరినీ తక్కువ చేసి చూడటానికి ఎవరికీ హక్కు లేదని అన్నారు. దేశానికి నాయకత్వం వహిస్తున్న ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడిని అవమానించే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని రాజకుమార్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సామాజిక న్యాయం సమానత్వం రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలను సహించేది లేదని దేశంలో కుల వివక్షకు అంటరానితనపు భావజాలానికి తావులేదని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే గారికి జరిగిన అవమానంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ సెక్రటరీ కొండ్లెపు అర్జున్, కౌన్సిలర్లు బదుగు రాజేందర్, బొల్లారపు గిరిధర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పులి నర్సయ్య, నకుమాల్ల రాజు, దుమాల గంగాధర్, సర్పంచ్ గంగ నర్సయ్య, కొంగర పవన్ బాబు, దాసరి సతీష్, మ్యాదరి శ్రీహరి, సంకె మహేష్, మోర్తాటి రాజశేఖర్, తడగొండ లక్ష్మణ్, భూమేష్, దొబ్బలా వేణు, ఏనుగందుల బాబు, బాపూరాపు రమేష్, మల్యాల గంగాధర్, దుమాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నీట్-పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-పరీక్ష కేంద్రంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి.
-అభ్యర్థుల గుర్తింపు, సీసీటీవీ, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి.
-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 17






జిల్లాలో ఈ నెల 30న నిర్వహించనున్న నీట్–పీజీ––2026 పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు, సాంకేతిక అంతరాయాలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నీట్–పీజీ––2026 పరీక్ష ఈ నెల 30న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సుజాతనగర్‌లోని అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించనున్నారు. జిల్లాలో ఇదే ఏకైక పరీక్షా కేంద్రం కాగా, మొత్తం 100 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, అభ్యర్థుల ఫ్రిస్కింగ్, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా, మాల్‌ప్రాక్టీస్ నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, ఆభరణాలు, వాటర్ బాటిల్లు, ఎటువంటి వస్తువులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరాదని, నిశితంగా పరిశీలించిన తర్వాతను మాత్రమే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. పరీక్ష సమయాల్లో విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో ఇంటర్నెట్, సీసీటీవీ కెమెరాలు తదితర సాంకేతిక సదుపాయాలు సక్రమంగా పనిచేసేలా ముందస్తుగా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. సుజాతనగర్ తహసీల్దార్ పరీక్షా కేంద్రాన్ని ముందుగానే సందర్శించి ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను పరిశీలించి, లోటుపాట్లు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సెక్షన్ 163 అమలు చేయడంతో పాటు, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను ఆ సమయంలో మూసివేయించాలి. పరీక్ష సమయంలో తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులకు అత్యవసర వైద్య సహాయం అందించేందుకు పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రథమ చికిత్స కిట్లు, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ తదితరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి మాల్‌ప్రాక్టీస్, అవకతవకలకు అవకాశం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్ నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. సుజాతనగర్ తహసీల్దార్ వి. కృష్ణ ప్రసాద్‌ను డ్యూటీ మేజిస్ట్రేట్‌గా నియమించారు. కొత్తగూడెం ఆర్డీఓ పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షిస్తూ పరీక్ష సమయంలో తనిఖీలు నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌గా అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ బి. శ్రీకాంత్, అబ్జర్వర్‌గా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి హెచ్. వెంకటేశ్వరరావు విధులు నిర్వహించనున్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రతి అధికారి తనకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లయితే నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీట్–పీజీ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, విద్యుత్, వైద్య, విద్య, ఎన్ఐసీ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ వో పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సుజాతనగర్ తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, అబ్దుల్ కలాం కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్, పోలీస్ శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి ప్రారంభం



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట (తెలంగాణ పత్రిక) ఆగష్టు 17

సోమవారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కరించేందుకు నిర్వహించిన కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మొత్తం 10 దరఖాస్తులు అందాయి. దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో దామోదర్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిన్నశంకరంపేటలో నాగుల పంచమి



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట తెలంగాణ పత్రిక ఆగష్టు 17

సోమవారం నాగుల పంచిమి దినంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పండుగ వాతావరణం సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అందంగా ముస్తాబై నాగదేవతను దర్శించుకునేందుకు నాగుల పుట్టల వద్దకు తరలి వెళ్లారు పుట్టల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నాగదేవతకు పాలు పోసి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. పసుపు, కుంకుమ, పూలతో పుట్టలను అలంకరించి దీపారాధన చేశారు.

# జలసిరి పనులను పరిశీలించిన స్పెషలాఫీసర్



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట తెలంగాణ పత్రిక ఆగష్టు 17

చిన్న శంకరంపేట మండలంలోని జలసిరి కింద ఏర్పాటు చేసిన పనుల్లో భాగంగా ఫన్ ఫాండ్ పనులను మెదక్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ డైరెక్టర్ విజయరావు సోమవారం మండలంలోని సంగాయపల్లి, గవలపల్లి,ప్యారగడ్డ గ్రామాలలో పర్యటించారు. అదే గ్రామాలలో నిర్మాణం చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఐకెపి ఎపిఎం ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# వీకే కోల్ మైన్‌ను పరిశీలించిన డైరెక్టర్ పి&పీ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 17





సోమవారంన డైరెక్టర్ (పిడపీ) కె. వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్ మైన్ (వి కే సి ఎం) ను సందర్శించి గని కార్యకలాపాలను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా గనిలో కొనసాగుతున్న కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించిన డైరెక్టర్ పిడపీ, భద్రతా చర్యలు, సేఫ్టీ ప్రికాషన్స్, బొగ్గు డిస్పాచ్ స్థితి, ఓవర్‌బర్డెన్ రిమూవల్ ( ఓ బి ఆర్) పనితీరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గనిలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ముందస్తు భద్రతా చర్యలు చేపడుతూ, సేఫ్టీ ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్ లక్ష్యాలను సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. బి ఓ ఆర్ పనితీరును మెరుగుపరచడం ద్వారా భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గని కార్యకలాపాల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటికి సత్వర పరిష్కారాలు చూపాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించడంతో పాటు భద్రతకు పెద్దపీట వేయాలని డైరెక్టర్ పిడపీ సూచించారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ( పీడపీ)తో పాటు ఏరియా జనరల్ మేనేజర్ వెంకట రమణ, జీఎం (సేఫ్టీ) కార్పొరేట్ శ్రీ సాయిబాబు, ఎస్వో టూ జీఎం ఽ యాక్టింగ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, మేనేజర్ మురళి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు

-డిప్లమా కోర్సులను ఐటీఐ
-ఏటీసీలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
-జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలి
-విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలి
-ఎస్ఎఫ్ఐ

**నంగునూరు, ఆగస్టు 17(తెలంగాణ పత్రిక):**

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా, డిప్లమా కోర్సులను మరింత బలోపేతం చేయాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) సిద్ధిపేట జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులను ఐటీఐ--ఏటీసీలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, జీవో నం. 97ను రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నంగునూరు మండలం రాజగోపాల పేట ప్రభుత్వ పాలిటెక్నిక్, పెద్దకోడూరు మహిళా పాలిటెక్నిక్ ల వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు భక్తుల అభిషేక్ భాను, జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న విధానాల వల్ల పాలిటెక్నిక్ డిప్లమా విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డిప్లమా కోర్సులను ఐటీఐ--ఏటీసీలతో అనుసంధానం చేయడం వల్ల పాలిటెక్నిక్ విద్య ప్రత్యేకత, ప్రమాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు. పాలిటెక్నిక్ విద్య అనేది ప్రత్యేకమైన సాంకేతిక విద్యా విధానమని చెప్పారు. దానిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం ఇతర శిక్షణా విధానాలతో అనుసంధానం చేయడం సరికాదని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్య, ఇంజినీరింగ్ విద్యతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం విధానాలను రూపొందించాలని డిమాండ్ చేశారు.





**సాంకేతిక విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి**

ఉపాధి, శిక్షణ పేరుతో సాంకేతిక విద్యా వ్యవస్థలో అనవసరమైన మార్పులు తీసుకురావడం ద్వారా రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రభుత్వం నిలిపివేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక వసతులు, ఆధునిక ప్రయోగశాలలు, పరికరాలు, గ్రంథాలయాలు, వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలని కోరారు.

**విద్యను కేవలం నైపుణ్య శిక్షణకే పరిమితం చేయొద్దు**

నూతన జాతీయ విద్యా విధానం--2020 పేరుతో విద్యను కేవలం నైపుణ్య శిక్షణకు పరిమితం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉన్నత విద్యను కొనసాగించే అవకాశాలతో పాటు ఇంజినీరింగ్ విద్యలో ప్రవేశాలు, మెరుగైన ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులను ఇంజినీరింగ్ విద్యతో అనుసంధానిస్తూ మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం, నైపుణ్య విశ్వవిద్యాలయం పేరుతో డిప్లమా విద్య స్థాయిని తగ్గించే విధానాలను తీసుకురావడం సరికాదని వారు పేర్కొన్నారు.

**జీవో నం. 97ను రద్దు చేయాలి**

డిప్లమా కోర్సులను ఐటీఐ--ఏటీసీలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నం. 97ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు, విద్యా నిపుణులతో సమగ్రంగా చర్చించిన తర్వాతే సాంకేతిక విద్యలో మార్పులు తీసుకురావాలని సూచించింది. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలను ఏకపక్షంగా తీసుకోకుండా, విద్యార్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే పాలిటెక్నిక్ విద్యార్థులను పెద్ద సంఖ్యలో సమీకరించి మరింత బలమైన ఉద్యమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు. ధర్నా కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు భక్తుల అభిషేక్ భాను, జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డితో పాటు జిల్లా సహాయ కార్యదర్శి చెప్యాల సంతోష్, సిద్ధిపేట పట్టణ కార్యదర్శి తాడిచెట్టు సంజయ్, పట్టణ ఉపాధ్యక్షుడు అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. "విద్య కోసం -- పోరాటం కోసం -- విద్యార్థుల భవిష్యత్తు కోసం" అనే నినాదంతో విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ సిద్ధిపేట జిల్లా కమిటీ ప్రకటించింది.

# వేములవాడ రాజన్న ఆలయంలో విజిలెన్స్ తనిఖీలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆలయ నిర్వహణ, రికార్డులపై వచ్చిన పలు ఫిర్యాదుల నేపథ్యంలో ఈ తనిఖీలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న విజిలెన్స్ బృందం, వివిధ విభాగాలకు చెందిన అధికారులతో సమావేశమై రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించింది. ప్రధానంగా ఆర్థిక లావాదేవీలు, టిక్కెట్ల విక్రయాలు, ప్రసాదాల తయారీ విభాగం, ఉచిత దర్శనాల నిర్వహణకు సంబంధించిన కీలక పత్రాలను తనిఖీ చేశారు.
ఈ తనిఖీల సందర్భంగా అధికారులు ఆలయ సిబ్బందిని పలు విషయాలపై ప్రశ్నించి వివరాలు సేకరించారు. తనిఖీలకు సంబంధించిన సమగ్ర నివేదికను త్వరలోనే ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు సమాచారం. ఆకస్మికంగా జరిగిన ఈ విజిలెన్స్ దాడులతో ఆలయ వర్గాల్లో తీవ్ర కలకలం రేగింది.

## మానవత్వం చాటుకున్న సదాశివ నగర్ పోలీసులు



**కామారెడ్డి, ఆగస్టు 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సదాశివనగర్ గ్రామానికి చెందిన తన అనుమతి లేకుండా కుమారుడు బలవంతంగా ?3,500 నగదు తీసుకుని వెళ్లిపోవడంతో, ఒక తల్లి పోలీసుల సహాయం కోసం 100 నంబర్‌కు కాల్ చేశారు. సమాచారం అందిన వెంటనే పిసి 2963. సిహెచ్ వినయ్ రెడ్డి. హెచ్ జి 530 స్వామి సంఘటనా స్థలానికి చేరుకుని, బాధితురాలి నుంచి కుమారుడి వివరాలు సేకరించారు. గాలింపు చేపట్టి సదాశివనగర్ బస్సు స్టాండ్ సమీపంలో అతన్ని గుర్తించారు. కేవలం 30 నిమిషాల్లోనే 3,500 నగదును స్వాధీనం చేసుకుని బాధితురాలికి తిరిగి అప్పగించారు. కుమారుడిని తీవ్రంగా హెచ్చరించి, ఇకపై ఇలాంటి ఘటనలకు పాల్పడవద్దని సూచించి వదిలిపెట్టారు.ప్రజలకు భరోస బాధితులకు అండ గా వేగవంతమైన పోలీస్ సేవలకు మరో నిదర్శనం.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హలవత్ మోహన్ నాయక్ కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి Ph.D పట్టా

**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 17**

మారుమూల తండా నుంచి గిరిజన బిడ్డగా పుట్టిన మోహన్ నాయక్ వందేళ్ళ చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ హిందీ డిపార్ట్‌మెంట్ నుంచి ప్రొఫెసర్ షీలా మిశ్రా గారి పర్యవేక్షణలో ( సమకాలీన్ హిందీ నాటకోమె బౌద్ధ దర్శన్) టాపిక్ లో డాక్టరేట్ (Ph.D) పట్టా సాధించారు. అంచెలంచెలుగా ఎదిగి తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు.అనంతరం కామారం తండా సర్పంచ్ గా గెలుపొందినంక,మైనంపల్లి రోహిత్అన్న , హనుమంత్ రావు అన్న గారి ఆశీర్వాదం తో సర్పంచ్ల ఫోరం మరియుమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి గా ఎన్నుకోవడం జరిగింది. ఇది కేవలం ఒక వ్యక్తి యొక్క విజయం కాదు -- ఇది కష్టాలను



ధైర్యంగా ఎదుర్కొని, అడ్డంకులను అధిగమించి, కలలను నిజం చేసుకున్న ఒక గొప్ప నాయకుడు చిన్నప్పటి నుంచి వనాల మధ్య, సాధారణ సౌకర్యాలు లేని తండా జీవితం. చదువుకు దూరమైన వాతావరణం, ఆర్థిక ఇబ్బందులు, భాషా అడ్డంకులు -- ఇవన్నీ ఉన్నా మోహన్ వెనకడుగు వేయలేదు. హిందీ వంటి భాషలో పరిశోధన చేసి డాక్టరేట్ సాధించడం అంటే ఎంత పట్టుదల, ఎంత కృషి అవసరమో అందరికీ తెలుసు. ఆయన ఈ మార్గంలో నడిచి, ఈరోజు ఉస్మానియా విశ్వవిద్యా లయం నుంచి గౌరవప్రదమైన పిహెచ్డి పట్టాను స్వీకరించారు నేటి నుంచి డాక్టర్ మోహన్ నలుగు రికీ -- అంటే అన్ని తరాల వారికీ, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల యువతకు -- ఒక ప్రకాశవంతమైన ఆదర్శం. "మనం ఎక్కడ పుట్టినా, ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా, కలలు కని కష్టపడితే ఏదైనా సాధ్యమే" అని ఆయన జీవితం నిరూపిస్తోంది. మోహన్ నాయక్ మాట్లాడుతూ నాకు ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించడం లో భాగస్వాములైన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

# స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ ల విలీనం వద్దు

-ఉద్యోగుల భోజన విరామ నిరసన
-నాణ్యమైన సాంకేతిక విద్యకు ముప్పు కలిగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
-పాలిటెక్నిక్ లను యథాతథంగా కొనసాగించాలి
- పాలిటెక్నిక్ ఉద్యోగులు

**నంగునూరు, ఆగస్టు 17(తెలంగాణ పత్రిక):**

రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్, చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ లలో ఉద్యోగులు సోమవారం భోజన విరామ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలల ప్రాంగణంలో జరిగిన ఈ నిరసనలో ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, పాలిటెక్నిక్ విద్య ప్రత్యేకమైన సాంకేతిక విద్యా విధానమని చెప్పారు. ఇంజనీరింగ్ రంగానికి అవసరమైన నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణులను తయారు చేయడంలో పాలిటెక్నిక్ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వల్ల ప్రస్తుతం కొనసాగుతున్న పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ విద్యా విధానం, ప్రమాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.




**పేద విద్యార్థులపై ఆర్థిక భారం పెరిగే ప్రమాదం**

పాలిటెక్నిక్ ల్లో ప్రధానంగా గ్రామీణ, మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారని ఉద్యోగులు తెలిపారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థలో మార్పుల కారణంగా విద్య ఖర్చులు పెరిగితే పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను కొనసాగించడం మరింత కష్టతరమయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుతం తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అభ్యసించే అవకాశం కల్పిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కళాశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, ఆధునిక ప్రయోగశాలలు, పరికరాలు, బోధనా సిబ్బంది, ఇతర సౌకర్యాలను పెంచాలని కోరారు.

**నిర్ణయాన్ని పునఃపరిశీలించాలి**

పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే నిర్ణయంపై ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో, అధ్యాపకులతో, విద్యా నిపుణులతో, విద్యార్థులతో సమగ్రంగా చర్చించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ ప్రత్యేకతను కాపాడుతూ విద్యార్థులకు మెరుగైన ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం విధానాలను రూపొందించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు, ఉద్యోగుల ప్రయోజనాలు, సాంకేతిక విద్య నాణ్యతకు సంబంధించిన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను యథాతథంగా కొనసాగిస్తూ, వాటిని మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు నిర్వహించిన ఈ భోజన విరామ నిరసనలో ఉద్యోగులు ఐక్యంగా పాల్గొని ప్రభుత్వ నిర్ణయంపై తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఉద్యోగులు తెలిపారు. కళాశాల సిబ్బంది సయ్యద్ షాహెబాజ్, పాతూరి శ్రీనివాసరెడ్డి, వై.రాజు, రామకృష్ణ, సంతోష్, కిషోర్, నవీన్, కవిత, జ్యోతి, కమల్ అహ్మద్, మంజుల, వైదేహితో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అనధికారిక ప్రెస్ స్టిక్కర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో వినతి

**రాయికల్ మండల ఆగుస్టు 17(తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వాహనాలపై అనధికారికంగా ప్రెస్ స్టిక్కర్లు,గుర్తులు వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీయూడబ్ల్యూజే--ఐజేయూ రాయికల్ యూనిట్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు టీయు డబ్ల్యూజే-ఐజేయు అధ్యక్షులు గుర్రాల వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి నాగమల్ల శ్రీకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ సమాచార మరియు ప్రజాసంబంధాల శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సమాచార,ప్రజాసంబంధాల శాఖ గుర్తింపు పొందిన మీడియా ప్రతినిధులు మాత్రమే తమ వాహనాలపై ప్రెస్ గుర్తును వినియోగించేందుకు అర్హులని తెలిపారు.అలాగే వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లపై ప్రెస్ అనే పదాన్ని ప్రదర్శించడం నిబంధనలకు విరుద్ధమని



పేర్కొన్నారు.అయితే రాయికల్ మండల వ్యాప్తంగా అనేక ప్రైవేట్ వాహనాలపై అనుమతులు లేకుండానే ప్రెస్ స్టిక్కర్లు,గుర్తులు ప్రదర్శిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు వివరించారు.ఇటువంటి చర్యల వల్ల ప్రజల్లో గందరగోళం నెలకొనడంతో పాటు అసలైన పాత్రికేయుల విశ్వసనీయత, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రెస్ గుర్తులను వినియోగిస్తున్న వాహనాలపై సంబంధిత శాఖల ద్వారా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.అలాగే పాత్రికేయుల పేరుతో జరుగుతున్న దుర్వినియోగాన్ని అరికట్టేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి,ఉపాధ్యక్షుడు వాసరి రవి, సహాయ కార్యదర్శి గంగాధరి సురేష్, కార్యవర్గ సభ్యులు వాసం లింబాద్రి, తీగుళ్ల గోపి, ఎద్దండి జితేందర్, సభ్యులు సింగిడి శంకరయ్య,శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, సంజీవ్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిరంతరాయంగా కొనసాగించాలి

**-మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ తుల ఉమా**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయం ఎదుట కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిరంతరాయంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ తుల ఉమా పాల్గొని ప్రభుత్వంపై పలు డిమాండ్లు చేశారు.ఈ సందర్భంగా తుల ఉమా మాట్లాడుతూ.. పేద కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తెలంగాణలోని వేలాది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాయని అన్నారు. కుమార్తెల వివాహ సమయంలో పేద కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను తగ్గించడంలో ఈ పథకాలు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.ప్రస్తుతం పెరుగుతున్న వివాహ ఖర్చులు,



నిత్యావసర వస్తువుల ధరల నేపథ్యంలో పేద కుటుంబాలకు ఈ పథకాల ఆర్థిక సహాయం ఎంతో అవసరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి జాప్యం లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.అలాగే పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, వారికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం అందించాలని తుల ఉమా డిమాండ్ చేశారు.

## నాగుల పంచమి సందర్భంగా జి సి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాల పంపిణీ

**కామారెడ్డి, ఆగస్టు 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని జి సి ఆర్ ట్రస్ట్స్ట్ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో భక్తులకు ధర్మశాల రోడ్ లో విద్యానగర్ సాయిబాబా టెంపుల్ గల పాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు భక్తులకు పాలు పంపిణీ చేసి, నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగుల పంచమి సందర్భంగా భక్తులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని నాగదేవతను ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి సి ఆర్ట్రస్ట్ సభ్యులు, ఆకాష్, శశి, సాయి, ఓంకార్, లక్ష్మణ్ యాదవ్, రామ్ యాదవ్, శివ, అరుణ్, రామ్, సిద్దు, మధు,పాల్గొన్నారు.

## హైకోర్టులో స్టే కారణంగానే పథకం అమలులో జాప్యం

**-పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**-పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్**

**రాయికల్ మండల ఆగుస్టు 17(తెలంగాణ పత్రిక):**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలైన కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతను సవాలు చేస్తూ అడ్వకేట్ విజయ్ గోపాల్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా చెక్కుల పంపిణీలో జాప్యం ఏర్పడిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్ అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన నిరుపేద ఆడ బిడ్డ కుటుంబానికి కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ హైకోర్టు పిటిషన్ తోనే జాప్యం ఏర్పడిందని తెలిసి కూడా బిఆర్ఎస్ నాయకులు రోడ్డెక్కి ధర్నా చేయడం



విడురంగా ఉందన్నారు. అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సంక్షేమ పథకాల అమలను చూసి ఓర్వలేక ఉనికి కోసమే నిరసన తెలుపుతున్నారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లను,పెన్షన్ ఇవ్వలేదని 2 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను,ఉచిత బస్సు,ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో పెన్షన్ వచ్చే భర్త మృతి చెందితే భార్యకు వితంతు పింఛన్ వచ్చేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం 7 రకాల పింఛన్ల కు ప్రభుత్వం దరఖాస్తుకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు.ప్రజలు సంతోషంగా పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని వారిని తప్పుదోవ పట్టించేందుకు నిరసనలు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు.అర్హులైన వారు ఈపాస్ ద్వారా కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ దరఖాస్తులు తీసుకుంటుందని రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేస్తున్నారని పథకం అమలు ఎక్కడ ఆగలేదన్నారు.బీడీ పెన్షన్ టేకేదార్ పెన్షన్ లేబర్ అధికారుల ద్వారా ప్రభుత్వం సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.ఈ పథకాలపై దాఖలైన పిటిషన్ ప్రస్తుతం న్యాయస్థానంలో విచారణలో ఉండగా తదుపరి విచారణను సెప్టెంబర్ 9కు వాయిదా వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, నాయకులు పిప్పోజి మహేందర్ బాబు,సుధావేణి మురళి,అల్లే పురుషోత్తం, సుదర్శన్, ముక్కెర ప్రసాద్, అనుమండ్ల చంద్ర తేజ,కాసవేని రాజేష్, గట్టు నవీన్, కొత్తపెల్లి అరవింద్,కటుకం సాయి తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యమే ఆయనఊపిరి, స్వాతంత్రమే ఆయన కాంక్ష

**-నేడు సుభాష్ చంద్రబోస్ వర్ధంతి**

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

**కామారెడ్డి, ఆగస్టు 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వతంత్ర్యాన్ని ఇస్తాను అని దేశం లో ముక్యంగా యు వత లో స్వేచ్ఛ కాంక్షను రగిల్చి న బోస్ వర్ధంతి నేడు.1897 జనవరి 23 న ఒరిస్సా రాష్ట్రం లో కటక్ లో జన్మించిన బోస్ చూపిన చొరవ,మొక్క వోని ధైర్య సాహసాలు తో బ్రిటిష్ వారిని గడ గడ లాడించి,అజా ద్ హింద్ ఫౌజ్



స్థాపించి రెండ వ ప్రపంచ యుద్ధ కాలం లో బ్రిటిష్ వారిపై పోరాటానికి అ వసరమైన నిధులు సేకరించ డానికిజపాన్,జర్మనీ,సింగపూర్ వంటి దేశాల్లో పర్యటించి బ్రి టిష్ వారి పై పోరాటం అలుపె రగకుండాచేసినవిప్లవకారుడు.1945 ఆగస్ట్ 18 న విమాన ప్ర మాదం లో మరణించినట్లు ధ్రువీకరణ చేసినప్పటికీ,ఎన్నో కమిషన్ లు వేసినప్పటికి వాస్త వ నిర్ధారణ మాత్రంకాలేదు.ఇం కా మర ణం పై మిస్టరీ కొన సాగుతూనే ఉంది. అయితే దేశానికి ఆయన చేసిన సేవలు పోరాట పటిమ,మో క్కు వోని ధైర్య సాహసాలు నేటియువత భావజాలం కు భిన్నంగా అంద రు అభిమానించే యోధుడు. ఆయనఆశయాలనుకొనసాగించడం,దేశం ప్రధానమైనది బానిసత్వం ఏ రూపంలో ఉన్న ఎదిరించడం ఆయన జీవితం నుండి నేర్చుకోవాలి.ఆయన ఇచ్చిన నినాదాలు నిత్యం భారతీయుల్లో ధ్వనిస్తూనే ఉంటాయి. జై హింద్, ఢిల్లీ చలో ,స్వాతంత్రం నా జన్మ హక్కుదాన్నిసాధిం చాల్సిందే,ఇత్తె ఫాక్,ఇత్మద్ కుర్బాని ఐక్య త విశ్వాసం త్యాగం ఆయన నుంచి యువత అనుసరించి ఏ రూపంలో ఉన్న బానిసత్వాన్నిప్రతిఘటిం చవలిసిందే.ఆయనఆశయాలనుకొనసాగించ డమే నిజమైన నివాళి.

## ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు హర్షణీయం

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్**

**కామారెడ్డి,ఆగస్టు17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న గౌడ్ 366 జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేపు18వ తేదీన సాయంత్రం 4గంటలకు ఆవిష్కరిం చనున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రజా



పాలనలో గౌడ కులస్తులకు సరైన గౌరవం దక్కిందనడానికి ఇదే నిదర్శనమన్నారు ప్రజా ప్రభుత్వం విగ్రహ ఏర్పాటుకు మాట ఇచ్చి తెలంగాణ అమరవీరుల స్మారక జ్యోతి పక్కన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి గౌడ సోదరులు ఎల్లపుడు రుణపడి ఉంటారన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు కృషిచేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కు, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ కు ,బీసీ, సంఘాల గౌడ సంఘాల ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ పెద్ద సంఖ్యలో జిల్లాలోని గౌడ సోదరులందరూ హైదరాబాద్ కు తరలిరావాలని ఆయన కోరారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

**పొతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 17.**



పోతంగల్ మండలంలోని హంగర్గ ఫారం గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్ అనే వ్యక్తి కొన్ని రోజుల క్రితం దుర్కి ౘ రోడ్ వద్ద ప్రమాదం జరిగి మరణించడం జరిగిందని వారి మిత్రులు తెలియడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన పిల్లలకు మనోధైర్యాన్ని కల్పించారు. వారి కుటుంబ పరిస్థితి సరిగా లేనందున పోతంగల్ 2001/02 పదవ తరగతి బ్యాచ్ మిత్రులందరికీ కలిసి 40,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. సేవనే మనది ప్రతిఫలం ఆ భగవంతునిది అని జోనల్ చైర్మన్ సితాలే రమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీతలే రమేష్, పబ్బ శేఖర్, సాయిలు, కిరణ్ ,సుధాకర్ రెడ్డి, సలీం,రషీద్, సజ్జత్, మహేష్ , లింగురం,సంతోష్, గంగాధర్, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు

**-ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్**

**ముధోల్:17ఆగస్టు(తెలంగాణ పత్రిక)**



గ్రామాల్లో నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు భద్రత కల్పించేం దుకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. సోమవారం మండలంలోని ముద్గల్ గ్రామంలో సర్పంచ్ మేకల అనురాధ గణపతి ఆధ్వర్యంలో రెండు సీసీ కెమెరాల ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భం గా ఎస్సై మాట్లాడుతూ మండలం లోని ఆయా గ్రామాల్లో సీసీ కెమెరా లను ఏర్పాటు చేసుకునేందుకు ముందు కు రావాలని అన్నారు. ప్రధాన కూడళ్లు, రహదారులు, జనసం చారం అధికంగా ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పా టు చేయడం ద్వారా అనుమానా స్పద వ్యక్తులు, వాహనాల కదలికల ను సులభంగా గుర్తించవచ్చున్నా రు.సీసీ కెమెరాల నిఘాతో దొంగత నాలను అరికట్టడం జరుగుతుం దన్నారు. గ్రామ ప్రజలు కూడా భద్రతా చర్యల్లో భాగస్వాములై సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరిం చాలని కోరారు. దీంతో సీసీ కెమెరా ఏర్పాటుకు కృషిచేసిన సర్పంచ్ మేకల అనురాధ గణపతిలను అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్ష్మణ్, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.